Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 16 | సంచిక: 119 | కరీంనగర్ | ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | పేజీలు: 12 | వెల: 2.00


## వనదుర్గ ఆలయానికి వరదపోటు

### మరోమారు ఆలయం మూసివేత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, సెప్టెంబరు 13 : జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది. శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. భక్తులు రాకుండా కట్టడి విధించారు.

## లోయర్ మానేర్ డ్యామ్‌లో వలకు చిక్కిన అరుదైన చేప

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, సెప్టెంబరు 13 : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో లోయర్ మానేర్ డ్యామ్ లో వలకు అరుదైన భారీ చేప చిక్కింది. రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన బోళ్ల భూమయ్య అనే మత్స్యకారుడు రోజువారి లాగే చేపలు పట్టేందుకు శనివారం ఉదయం మానేరు డ్యామ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో తన వలలు తీస్తుండగా ఎర్ర రంగులో ఉన్న వెరైటీ చేప భారీ సైజులో కనిపించడంతో పైకి తీసి గమనించాడు. ఇట్లాంటి చేప ఇప్పటివరకు లోయర్ మానేరు రిజర్వాయర్ లో కనిపించలేదని మత్స్యకారులు తెలిపారు. ఇది ఉత్తర ప్రదేశ్ కు చెందిన చేపగా పలువురు చెబుతున్నారు. ఈ వెరైటీ చేప చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.



# దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు



(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

ఇంఫాల్, సెప్టెంబరు 13 : మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్‌కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్‌లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్‌కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్‌లో మోడీ పర్యటించారు. మణిపుర్‌లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్‌పుర్‌లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్‌లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు.

11 లో



కృష్ణా జలాల్లో తెలంగాణ

# వాటా సాధించాల్సిందే

- తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే - కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
- న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13 : కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది

2 లో

# దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

- యువత ఇందులో భాగస్వామ్యం కావాలి
- మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ



(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

గ్యాంగ్‌టక్, సెప్టెంబరు 13 : దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ ముఖ్యమని స్పష్టం చేశారు.

11 లో




## ధృవీకరించిన డిజిపి జితేందర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయి నట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు.

11 లో

ఎక్సైజ్ సిబ్బంది

# సమర్థంగా విధులు నిర్వహించాలి

- అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం
- అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13 : ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కు పాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత

11 లో

# మణిపూర్‌లో ఇప్పడా పర్యటించేది

- మోడీ పర్యటనపై ప్రియాంక పెదవి విరుపు



(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

వయనాడ్, సెప్టెంబరు 13 : జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్ట కరమన్నారు. భారత్‌లోని ప్రధాన మంత్రుల సంప్రదాయం ఇది

11 లో

గ్రూప్-1పై అప్పీల్‌కు

# వెళ్లాలనుకోవడం దుర్మార్గం

- మాజీ మంత్రి హరీష్ రావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13 : గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేయాలనుకోవడం దుర్మార్గమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. పోస్టులకు మంత్రులు, అధికారులు రూ.లక్షలు లంచం అడిగారని చెబుతు న్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. గ్రూప్-1 పోస్టులకు రూ.లక్షల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ.. హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలనుకోవడం సిగ్గు చేటు అని తప్పుదిద్దుకోకుండా అప్పీల్‌కి వెళ్లాలనుకోవడం సరికాదని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని, అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు.

# యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

- బిజెపి అద్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13 : యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు

11 లో

గ్రూప్-1 అవకతవకలపై

# సిట్టింగ్ జడ్జితో విచారణ

- 2 లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్
- అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సిద్ధిపేట, సెప్టెంబరు, 13 : గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్

11 లో

# కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

- రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం
- ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 811 టీ-ఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71 శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు.

11 లో

# రామగుండంలో రాక్షస పాలన

- ప్రజాస్వామ్యం ఖూనీ
- ప్రశ్నిస్తే కేసులు..అడిగితే కూల్చివేతలు
- అభివృద్ధి పేరుతో విధ్వంసం
- చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షసానందం
- 21 నెలలుగా అరాచక పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయి
- ఈ నెల 15న బంద్, ఛలో కలెక్టరేట్
- మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, సెప్టెంబర్ 13 : రామగుండంలో రాక్షస పాలన నడుస్తోందని, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ప్రశ్నిస్తే కేసులు.. అడిగితే కూల్చివేతలు చేస్తూ రామగుండం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని, చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరితో కలిసి మాట్లాడుతూ..నియోజకవర్గంలో 21 నెలలుగా అరాచక పాలన సాగుతుందని ఆరోపించారు. అభివృద్ధి పేరిట కూల్చివేతలతో చిరువ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. రోడ్డు వెడల్పు పేరుతో జరుగుతున్న కూల్చివేతలు చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని, అరాచక పాలనను భరించలేక నేపాల్‌లో ప్రజలు ప్రధానిని సీటు నుండి దింపేశారని, రామగుండంలో ఆ సందర్భం పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఒకరు షాపులకు పర్మిషన్ ఇస్తే.. మరొకరు వచ్చి కూల్చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని, దీంతో చిరు వ్యాపారులు నష్టపోతున్నారని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మీరు గోదావరిఖనిని ఏం చేయదలుచుకున్నారు! అసలు మీ ప్రణాళిక ఏమిటి? ప్రజలకు బహిరంగంగా వివరించాలని డిమాండ్ చేశారు. ప్రజలడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలేరులతో మాట్లాడిస్తున్నారని ఎద్దేవా చేసారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో, ఎన్టీపీసీలో కూల్చివేసిన దుకాణదారులకు నష్టపరిహారం చెల్లించాలని, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పక్షాన పోరాడుతుందని, సోమవారం బంద్‌తో పాటు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన ప్రకటించారు.




# మత్స్యశాఖ మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత

## - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, సెప్టెంబర్ 13 : ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని మత్స్యశాఖ మహిళా సంఘాలకు చేయూత అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లతో కలిసి మత్స్యకారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో మత్స్యశాఖ మహిళా సహకార సంఘాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ప్రతిపాదిత మహిళా సహకార సంఘాన్ని తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 132 సంఘాలు నమోదు అయి ఉన్నాయని, సంఘ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారుల మహిళా సంఘాలకు ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అధికార యంత్రాంగం సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం 134 మంది మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూపాలపల్లిలో సింగరేణి ఆధ్వర్యంలో తేనెటీగల బాక్సుల పంపిణీ

## - పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే, సింగరేణి సంస్థ సీఎండి, జిల్లా కలెక్టర్

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

భూపాలపల్లి, సెప్టెంబర్ 13: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని గడ్డిగానిపల్లి గ్రామంలో తేనెటీగల పెంపకంపై శిక్షణ తీసుకున్న వారికి తేనెటీగల బాక్సులను పంపిణీ చేశారు. శనివారం స్థానిక ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన తేనెటీగల బాక్సుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్. బలరాం, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తేనెటీగల పెంపకంలో శిక్షణ పొందిన వారికి తేనెటీగల బాక్సులను పంపిణీ చేశారు. ఆ అనంతరం సింగరేణి సీఎండి మాట్లాడుతూ, సింగరేణి పరిసర ప్రాంతాల్లోని ఎంపిక చేసిన మూడు కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమం కోసం సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్. నిధుల నుండి రూ. 74,86,500 లను కేటాయించిందన్నారు. అందులో భాగంగా భూపాలపల్లి కేటికే ఓసి టూ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతమైన గడ్డిగానిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసి రూ.24,95,500లు కేటాయిం చడం జరిగిందని చెప్పారు. మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ (ఎన్‌జిఓ) ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది మహిళలకు ఒక వారం పాటు తేనెటీగల పెంపకంలో శిక్షణ అందిస్తారని అయన చెప్పారు. దీనితో పాటుఅదనంగా, సింగరేణి సంస్థ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ద్వారా 36 రకాల ఉచిత కోర్సులు చదువుకున్న వారికి అందుబాటులో ఉన్నాయని అయన అన్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సీఎండి సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి.సూర్య నారాయణ,ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ జిఎం సైదులు, ఎస్ఓటుజిఎం కవీంద్ర ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ టి.పోషమల్లు, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం, ఐ.ఎన్.టీ.యు.సి. జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్, ఇతర అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి ముసుగులో ఫిరాయింపులకు దారి తెరిచారు

## - గాంధీల పార్టీలో గాడ్సేలా రేవంత్ రెడ్డి పాలన

## - జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, సెప్టెంబరు 13 : గాంధీల పార్టీలో గాడ్సే లాగ రేవంత్ రెడ్డి పాలన ఉందని జిల్లా తొలి జడ్పీ ఛైర్మన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభివృద్ధి ముసుగులో ఫిరయింపులకు దారి తెరిచారని, పాప భీతి కాదు..పదవి పోతుందనే భయంతోనే ఫిరయింపు ఎమ్మెల్యేలు అబద్ధాలు ఆడుతున్నారని అన్నారు.కేటీఆర్ ఎమ్మెల్యేల చోరీ అంటూ ఎక్స్ లో పెట్టిన పోస్ట్ పై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలనారు. రాజ్యాంగం పట్టుకొని ప్రజాస్వామ్యం అంటూ రాహుల్ గాంధీ దేశంలో తిరగడం కాదు.. తెలంగాణలో తిరగాలని, రాజీవ్ గాంధీ ఆకాంక్షలకి రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తుంటే సోనియా, రాహుల్ మౌనం వహించడం దుర్మార్గం అన్నారు. గాంధీలా పార్టీలో గాడ్సే లాగ రేవంత్ రెడ్డి పాలన ఉందని, అభివృద్ధి ముసుగులో ఫిరయింపులకు దారి తెరిచారన్నారు. నమ్మి ఓట్లేసిన ప్రజలను వంచించి, నమ్మిన పార్టీని, నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హత నీడలో అంతులేని భయంతో అబద్ధలతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాలం గడుపుతున్నారని, నిజం ఎప్పటికి దాగదని, ఎన్నటికో ఒకనాడు పాపం పండక మానదని పేర్కొన్నారు. పదవి గండం రాగానే బీఆరెస్ లో ఉన్నామని బుకయిస్తున్నారని, పార్టీ మారి ప్రజలకు చేసిన సంక్షేమమేంటో, ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో, తెచ్చిన నిధులు ఎన్నో శ్వేత పత్రం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తన నైతికత చిత్తశుద్ధిని కాపాడుకోవాలని కోరారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారి, తాము పార్టీ మారలేదు, అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాం అని మాట్లాడ్డం విడ్డురంగా ఉందన్నారు. అన్ని నియోజకవర్గంలను ఒకేలా చూడడం ప్రభుత్వం బాధ్యత అని, ఆ మాత్రం అయినా అటు ప్రభుత్వంకు, ఇటు పార్టీ ఎమ్మెల్యేలకు తెలియకపోవడం విచారకరం అన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చెయ్యాల్సిందేనన్నారు. అలాంటప్పుడు పార్టీ మారడం వెనుక దురుద్దేశం తప్ప, అభివృద్ధి ఆలోచన ఎక్కడ ఉందని ప్రశ్నించారు. అర్ధరాత్రి దొంగల్లా పార్టీ మారి నేను పార్టీ మారలేదని, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని బుకయించడం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారని, స్థానిక కాంగ్రెస్ నేతలు గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేశారన్నారు. దేశం మొత్తం ఫిరయింపు ఎమ్మెల్యేల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బంది చూసిందని, అయినా దేవుని కండువా, మూడు రంగుల జెండా అని మాట్లాడ్డం సిగ్గు చేటన్నారు. కరీంనగర్ మీటింగ్ లో పాడి కౌశిక్ రెడ్డి లోకల్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ను నిలదీస్తే నేను కాంగ్రెస్ లోనే ఉన్నానని మాట్లాడాడు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటామన్నాడు. ఇంకా కూడా అతను ప్రభుత్వంతో పనిచేస్తున్న అని బుకయిస్తున్నాడన్నారు. రాజ్యాంగంపై దేశ అత్యున్నత న్యాయస్థానంపై పూర్తిగా విశ్వాసం ఉందని, న్యాయం గెలుస్తుందని విశ్వసిస్తున్నామన్నారు. ప్రజ క్షేత్రంలో ఫిరయింపు ఎమ్మెల్యేలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# యూరియా... ఇదేంగోడవయ్యా...

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు ఇబ్బందులను పడుతూనే ఉన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలను పండించే రైతన్నలను అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని పలువురు రైతులు వారి పైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో వరి, కంది, పత్తి ఇతర పంటలను సాగు చేస్తూ ఉంటారు. ప్రధానంగా చాలామంది రైతులు పత్తి పంట పైనే మొగ్గు చూపుతున్నారు. రైతులకు తగ్గట్టుగా యూరియా సరైన సమయానికి అందుబాటులో లేకపోవడంతో పాటు, సహకార సంఘాలు, హాకా కేంద్రాలకు వస్తున్న యూరియాను కొరత సృష్టించి పలుకుబడి కలిగిన వారికి, కొందరు అధికారులను ప్రసన్నం చేసుకునే వారికి యూరియా బస్తాలు ఇవ్వడంతో ప్రతిరోజు జిల్లాలో ఏదో ఒకచోట ఆందోళనలు జరగడం జిల్లాలో షరా మామూలే అయింది. ఇటీవల రెబ్బెన మండలం కేంద్రంలోని సహకార సంఘం అధికారులు కొందరు పలుకుబడి కలిగిన వారికే యూరియా బస్తాలను పెద్ద మొత్తంలో ఇవ్వడంతో రైతులు కార్యాలయాన్ని ముట్టడించి, అంతరాష్ట్ర రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టిన సంఘటన కొందరు అధికారుల ఎత్తుగడలకు నిదర్శనం. మరికొన్నిచోట్ల యూరియా నిలువలు ఉన్నప్పటికీని లేదని చెప్పడం, రేపు మాపు అంటూ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని మరికొంతమంది రైతులు అధికారుల పైన మండిపడుతున్నారు. కొందరు ఫర్టిలైజర్ వ్యాపారులు స్నేహితులు, బంధువుల ఆధార్ కార్డులు సేకరించి అందులోని చిన్న పాటి జిమ్మిక్కుతో ఒక్కో బస్తాను అధిక ధరలకు విక్రయించారని స్వయంగా రైతులే ఆరోపిస్తున్నారు. జిల్లాలోని రెబ్బెన, బెజ్జూర్, తిర్యాని మండలాలలోని సహకార సంఘాల కార్యాలయాలలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆయా సహకార కేంద్రాలలో



గతంలో సైతం జరిగిన అవినీతి అక్రమాలే నిదర్శనమని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

**యూరియా అధిక వాడకం ఆగేనా**

ఒక్కో ఎకరానికి ఒకటి లేదారెండు యూరియా బస్తాలు వాడాల్సి ఉండగా మూడు నుండి నాలుగు యూరియా బస్తాలను రైతులు వాడుతున్నట్లు తెలుస్తుంది. దీంతో రైతులందరికీ యూరియా దొరకక ఇబ్బందులు సైతం ఎదురవుతున్నాయని అధికారులు వాదిస్తున్నారు.

**నానో ద్రావణంపై అవగాహన కరువు**

భూములు నాణ్యతగా ఉండి సారవంతాన్ని పెంచేందుకు యూరియా వాడకాన్ని తగ్గించి దాని స్థానంలో నానో ద్రావణాన్ని వాడాలని కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తుంది. మార్మ్ముల ప్రాంతాలలోని చాలామంది రైతులకు ఇంకా అవగాహన లేకపోవడంతో దానినీ వాడడం లేదు. కొన్నిచోట్ల అవగాహన కల్పిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో రైతులందరికీ అవగాహన, వాడకం తెలియడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రణాళికా ప్రకారంగా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఔదార్యం

## - అంధ బాలుడి కుటుంబానికి అండ

## - ఏడున్నర లక్షల చెక్కు అందచేత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, సెప్టెంబరు 13 : సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాదు.. ఉదారతలో సైతం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న అంధ బాలుడి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోంకా తండాకు చెందిన వికాస్ నాయక్ మూడేళ్ల వయస్సులో అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడు కంటి చూపును కోల్పోయాడు. అతడి తల్లిదండ్రులు ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా.. వికాస్‌కు చూపు మాత్రం రాలేదు. ప్రస్తుతం నిజామాబాద్‌లోని అంధుల పాఠశాలలో వికాస్ ఐదో తరగతి చదువుతున్నారు. ఇక అతడికి చూపు లేకున్నా వికాస్ నాయక్.. గాయకుడిగా రాణిస్తున్నాడు. అయితే వికాస్ నాయక్ తండ్రికి రెండు కిడ్నీలు పాడైపోయి.. మంచం పట్టాడు. వికాస్ కంటి చూపు కోసం.. అతడి తండ్రి చికిత్స కోసం ఆ కుటుంబం భారీగా అప్పు చేసింది. దీంతో అసలుతోపాటు వడ్డీ సైతం భారీగా పెరిగిపోయింది. అప్పు వడ్డీ కలిసి.. దాదాపు రూ. 6 లక్షలకుపైగా దాటింది. ఈ నేపథ్యంలో ఇటీవల వికాస్ కుటుంబ సభ్యులు.. జగ్గారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించి.. తమకు సహాయం చేయాలంటూ జగ్గారెడ్డికి అభ్యర్థిం చారు. ఈ నేపథ్యంలో శనివారం సంగారెడ్డిలోని తన నివాసానికి వికాస్ కుటుంబాన్ని జగ్గారెడ్డి పిలుపించుకున్నారు. ఈ సందర్భంగా రూ.7.50 లక్షల చెక్కును వికాస్ కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అంధుడైన వికాస్ గానం చేసిన పాటలకు జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. వికాస్‌కు స్మార్ట్ ఫోన్‌ను కొనుగోలు చేసి అందజేశారు. తాను ఇచ్చిన నగదుతో అప్పు తీర్చడమే కాకుండా.. యూట్యూబ్ చానల నిర్వహించుకునేందుకు మిగిలిన మొత్తాన్ని వినియోగించాలంటూ వికాశ్ కుటుంబ సభ్యులకు పీసీసీ వర్కిగ్ ఆ డబ్బుతో అప్పును పూర్తి తీర్చడమే కాకుండా యూట్యూబ్ ఛానల్ నిర్వహణకు మిగిలిన మొత్తాన్ని వెచ్చించాలని వికాస్‌కు సూచించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ.. బాగా చదువుకుని కలెక్టర్ అవడమే తన లక్ష్యమని వికాస్ నాయక్ ఈ సందర్భంగా జగ్గారెడ్డికి వివరించారు. అనంతరం స్వయంగా ఆయనే కారును ఏర్పాటు చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పంపించారు.

# పాలమూరు ఎత్తిపోతలకు గండికొడితే ఊరుకోం :: నాగం జనార్ధన్‌రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబ్‌నగర్, సెప్టెంబరు 13 : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గండి కొట్టి నల్లగొండ జిల్లాకు నీటిని తరలించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగం జనార్ధన్ రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేసేందుకు పూనుకుంటే పార్టీలకతీతంగా ఉద్యమిస్తానని హెచ్చరిం చారు. అందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే విస్తీర్ణంలో పెద్దదిగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటున్నదని నాగం జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. అలాంటి ప్రయత్నాలు మానుకో కుంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని నాగం జనార్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికి అవసరమైతే సమ్మె చేస్తాం

## - స్ట్రక్చర్ మీటింగ్ ను బహిష్కరించాం

## - ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని), సెప్టెంబర్ 13: సింగరేణి సంస్థ స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో ఏఐటియుసితో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను అమలు చేయడం కోసం సర్క్యులర్‌లు జారీచేయలేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ఆరోపించారు. సమస్యలను పరిష్కరించేంత వరకు స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పాల్గొనబోమని హైదరాబాద్‌లో యాజమాన్యం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించామన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల కు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యంకు లేఖ రాయడం జరిగిందన్నారు. దానిపై ఇప్పటి వరకు రెండు సార్లు డైరెక్టర్ ఫా స్థాయి, ఒక సారి సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు జరిగాయన్నారు. అందులో కొన్ని సమస్యల్ని అంగీకరించిన యాజమాన్యం ఇంత వరకు సర్క్యులర్‌లు జారీచేయలేదన్నారు. సమస్యలు పరిష్కారం కాలేదని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసిపై అనవసరపు విమర్శలు చేస్తూ తప్పు దోవ పట్టిస్తున్నాయన్నారు. సర్కారు, ఐఎన్టీయుసి యూనియన్ సమస్యలు పరిష్కారం కాకుండా యాజమాన్యాన్ని, అధికారులను బెదిరిస్తూ అడ్డుకుంటూ ఏఐటియుసిని బద్నాం చేస్తుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా యాజమాన్యంపై ఐఎన్టీయుసి నాయకులు ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సింగరేణిలో కొత్త గనులు రావడం కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, మారుపేర్ల విజిలెన్స్ కేసులతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి పై కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల కు తప్పుడు సంకేతాలు ఇచ్చి ఆందోళన కు గురి చేస్తున్నాయన్నారు.సింగరేణి ఆర్జీ వన్ లో కూడా ఏఐటియుసి సమస్యల పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని ఏఐటియుసి సమ్మె కు పిలుపునిస్తుందని ఆర్జీవన్ బ్రాంచ్ కార్యదర్శి అరెల్లి పోషం అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు గుర్రం ప్రభుదాస్, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, దోరగండ్ల మల్లయ్య, ఏవిఎస్ ప్రకాశ్, చెప్యాల మహేందర్ రావు, ఎర్రగొల్ల చేరాలు, ఆర్ రాజేశ్వరరావు ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం అండర్ బ్రిడ్జి రోడ్డు నిర్మాణం పనుల పరిశీలన

## - పనుల నాణ్యత పై అధికారులతో సమీక్ష - రామగుండం ఎమ్మెల్యే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, సెప్టెంబర్ 13 : రామగుండం తాహశీల్ కార్యాలయం నుంచి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత కనిపించాలని, ఈ నూతన రోడ్డు నిర్మాణం ప్రజలకు ఎంతో సౌకర్యంగా కలిసి వస్తోందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం రోడ్డు నిర్మాణం పనులను ప్రత్యేకంగా పరిశీలించిన అనంతరం మాట్లాడారు. పనుల్లో నాణ్యత రోడ్డు నిర్మాణం వేగవంతంగా పనులు జరగాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ప్రధానంగా ట్రాఫిక్ అడ్డంకులు రాకుండా చూడాలని ఆర్ అండ్ బి హెచ్‌కెఆర్ సిబ్బంది కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఈ రోడ్డు నిర్మాణం రామగుండం ప్రాంత ప్రజలకు కీలకమని ప్రతి శాఖ ముందుండి నిర్ణయించిన సమయానికి పూర్తి చేయాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశించారు. అభివృద్ధి సంక్షేమం తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తాజా కార్పొరేట్స్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, సెప్టెంబర్ 13 : కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎవరి దుకాణాలు తియ్యరు... ఆందోళన వద్దు

## చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే భరోసా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, సెప్టెంబర్ 13 : రామగుండం పట్టణంలోని మజీద్ చౌరస్తా ప్రాంతంలో ప్రజల ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకొని చేపట్టనున్న రోడ్డు నిర్మాణంలో దుకాణదారులు దుకాణాలు పోతున్నాయని ఆందోళన పడవద్దని, నేనున్నాను అంటూ చిరు వ్యాపారులకు దుకాణ దారులకు శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పూర్తిస్థాయి భరోసా అందించారు. పక్కనే గల జెన్కో డబుల్ క్వార్టర్లను కూల్చివేసి చదును చేసిన అనంతరం చిరు దుకాణా దారులందరికి స్థలాలు కేటాయించి సజావుగా వ్యాపారాలు నడుపుకునేందుకు కృషి చేస్తామని ప్రస్తుతానికి ఎవరు దుకాణాలు కూల్చడం తీసివేయడం చేయరాదని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బాధితులకు హామీ ఇచ్చారు. కార్పొరేషన్ మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది ఇప్పుడే తొలగించమంటున్నారని చిరు వ్యాపార బాధితులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకువెళ్లగా అలాంటిది ఏమీ లేదని దుకాణాలు తొలగించమని, తీసివేయమని ఎవరికి చెప్పలేదని, అలా జరగదని, ఏదైనా ఉంటే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని నేను మీ అందరి వాడను మీ క్షేమం కోసం పనిచేస్తున్నాను ఎవరు కలతపడవద్దని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజు ఠాకూర్ బాదితచిరు వ్యాపారులకు వెన్ను తట్టి అభయహస్తం అందించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంట మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఇసంపల్లి అంజలు, కాంగ్రెస్ నాయకులు బంధారపు బుగ్గ రాములు గౌడ్, బల్వంత్ సింగ్ ఠాకూర్, పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## - వేలానికి అడ్డుపడ్డ కార్మిక సంఘాలు కార్మికులకు క్షమాపణ చెప్పాలి

## - ఇప్పటికే సింగరేణికి 60 వేల కోట్ల రూపాయల నష్టం - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)


భూపాలపల్లి, సెప్టెంబర్ 13: బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్ని రోజులు బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని అడ్డు చెప్పినా కార్మిక సంఘాలు, సింగరేణి కార్మికులకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాజకీయ కారణాల వలన సింగరేణి కార్మికులకు తీవ్ర నష్టం కలిగించిన కార్మిక సంఘాలు, ఈ రోజు సింగరేణి భవిష్యత్తును సంకటంలోకి నెట్టాయని వారు తీవ్రంగా విమర్శించారు. బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో, సింగరేణి యాజమాన్యం గనుల వేలంపాటలో పాల్గొనాలని, గనులను సింగరేణి దక్కించుకోవాలని గతంలోనే సూచించడం జరిగిందని వారు తెలిపారు. దీని వల్ల సింగరేణి సంస్థతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థికంగా బలపడతాయని, కార్మికుల శ్రేయస్సు, కంపెనీ యొక్క మనుగడ కొనసాగుతుందని వారు అభిప్రాయపడ్డారు. బొగ్గు గనుల వేలం అంశంపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో ప్రతినిధి బృందం 2021లో ఆనాటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి మెమొరాండం సమర్పించిందం జరిగిందని వారు వివరించారు. ప్రహ్లాద్ జోషి కూడా సింగరేణి యాజమాన్యం వేలంపాటలో పాల్గొంటే, గనులు తప్పకుండా సింగరేణికే ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అయినప్పటికీ, రాజకీయ కారణాలతో సింగరేణిలోని కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక ధోరణి ప్రదర్శించి సింగరేణికి తీవ్ర నష్టాన్ని కలిగించాయని వారు ఆరోపించారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఈ అంశంపై యాజమాన్యాన్ని కూడా అనేక సార్లు ఒత్తిడి చేసి వేలంపాటలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసిందనా పట్టించుకోలేదని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా, రాజకీయ పార్టీల పావులుగా మారిన టీబీజీకేఎస్, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ వంటి కార్మిక సంఘాలు తమ రాజకీయ పార్టీల కబంధహస్తాలలో చిక్కుకొని,వారి సొంత ప్రయోజనాల కోసం కార్మికులను తప్పుదోవ పట్టించి ఆందోళనలు నిర్వహించాయని వారు విమర్శించారు. దీని ఫలితంగా ఇప్పటికే సింగరేణి సంస్థకు సుమారు 60 వేల కోట్ల రూపాయల నష్టం కలిగిందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గాఢ నిద్ర నుండి మేలుకొని తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తూ, ముఖ్యంగా గనుల వేలంలో పాల్గొనకపోతే సింగరేణికి కలిగే నష్టాన్ని గమనించి ముందడుగు వేసిన యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నామని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేలంపాటలో పాల్గొనే నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. ఇంతకాలం రాజకీయ పార్టీ ప్రేరణతో కార్మికుల ప్రయోజనాలను పక్కన పెట్టిన టీబీజీకేఎస్, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ సంఘాలు ఇప్పుడు అయినా కార్మికులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. వేలంపాట వల్ల కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి లాభం ఉండదని పలు సార్లు వివరణ ఇచ్చినా, గతంలో టీఆర్ఎస్–బీఆర్ఎస్ ప్రభుత్వానికి దగ్గరగా ఉన్న పెట్టుబడిదారుల కోసం ప్రైవేటీకరణ పేరుతో కుట్రలు పన్నిసింగరేణిని నిర్వీర్యం చేయాలనే యత్నాలు చేసిందని, అయితే అందుకు ఈ సంఘాలు మద్దతు పలకడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలు రాజకీయ పార్టీల కోసం కాకుండా, కార్మికుల శ్రేయస్సు కోసం, సింగరేణి అభివృద్ధి కోసం కృషి చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం గట్టిగా డిమాండ్ చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ఎబికేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్, జీబిసిసిఐ స్టాండింగ్ కమిటీ సభ్యులు టి.ఎస్.పవన్ కుమార్, ఎస్.సి.ఎం.కే.ఎస్. అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణిలున్నారు.

# ఎన్టీపీసీ పరక్కాలో ఐఎన్టియుసి ఘనవిజయం

## - హర్షం వ్యక్తం చేస్తున్న బాబర్ సలీం పాషా

## - స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కొండ్ర వెంకటేష్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కోల్‌సిటి (గోదావరిఖని), సెప్టెంబర్ 13 : ఐఎన్టియుసి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో ఎన్టీపీసీ పరక్కా ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికలలో ఐఎన్టీయూసీ విజయం సాధించింది. ఎన్టీపీసీ పరక్కలో శుక్రవారం జరిగిన వెరిఫికేషన్ ఎలక్షన్‌లో ఐఎన్టీయూసీ ఘనవిజయం సాదించింది. సోల్ బార్గనింగ్ 62.5 శాతం ఓట్లు సాధించి విజయం సాదించారు.మొత్తం ఓట్లు 178 కాగా176 ఓట్లు పోలు అయ్యాయి. అందులో110 ఓట్లు రాగా సిఐటియు 65 ఓట్లు లభించాయి. దాంతో ఐఎన్‌టియుసి 45 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. బాబర్ సలీం పాషా నేతృత్వంలో ఐఎన్టీయూసీ విజయం సాధించడం పట్ల బాబరు సలీం పాషా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ్ర వెంకటేష్, అంతర్గాం గోపి, మాదాసు రవీందర్, బూపెల్లి మల్లేష్ లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# మహిళలకు అండగా మంచిర్యాల షీ టీమ్స్

## - మహిళ రక్షణ... మా ప్రధాన లక్ష్యం - మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్

(ప్రజాలక్ష్యం బ్యూరో)

మంచిర్యాల, సెప్టెంబర్ 13: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక డీసీపీ కార్యాలయంలో శనివారం షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్ సిబ్బందితో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ.. బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ మీకు అండగా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించాలని అలాగే జిల్లాలో షీ టీమ్స్, ప్రధానంగా ఇదివరకే గుర్తించిన హాట్ స్పాట్స్ ప్రతీరోజు సందర్శించాలని ఈవ్ టీజర్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలిపారు. స్కూళ్లు, కళాశాలలు, జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళా యువతలో ఉండే హాస్టల్స్ మరియు ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలి అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి. భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు అండగా పోలీస్ ఉందనె మనోధైర్యాన్ని కల్పించాలి. భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికల కు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలి. మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని



ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని, సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.. మంచిర్యాల జోన్ పరిదిలో ఈ సంవత్సరం 81 మంది పోకిరీలను పట్టుకున్నారని అదేవిధంగా షీ టీమ్స్ కి అందిన ఫిర్యాదులలో మంచిర్యాల జోన్ షిటీం కి మొత్తం అందిన ఫిర్యాదులు -114 వాటిలో క్రిమినల్ కేసులు-18, పెట్టి కేసులు-07 మరియు 89 కౌన్సెలింగ్ తో పాటు హెచ్చరించారని తెలిపారు.. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే రామగుండం షి టీం వాట్సాప్ నెంబర్ 6303923700 ద్వారా లేదా మంచిర్యాల షి టీం 8712659385 నెంబర్ లేదా 100 నెంబర్ కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు..

# కొత్త రేషన్ కార్డుల మంజూరు పట్ల హర్షం

## – కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజబాపు గౌడ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 14 : మంథని నియోజకవర్గంలోని కాటారం మండల పరిధిలోని బయ్యారం గ్రామ పంచాయితీ పరిధిలో రేషన్ షాపుకు తాజాగా ప్రభుత్వం అధిక సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం స్థానిక ప్రజలకు సంతోషాన్ని కలిగించిందని కాంగ్రెస్ పార్టీ బయ్యారం గ్రామ శాఖ అధ్యక్షుడు రాజబాబు గౌడ్ అన్నారు. ఈ కార్డుల మంజూరుతో గ్రామ ప్రజలు రేషన్ బియ్యం, ఇతర అవసరమైన వస్తువులు సులభంగా పొందే అవకాశం కలగనుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఇప్పటివరకు రేషన్ బియ్యం లభించక ఇబ్బందులు ఎదుర్కొన్నా మని, కొత్త కార్డులు రావడం వల్ల సమస్యలు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు ఈ కార్డులు లభించడం ద్వారా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రశంసనీ యమని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా బయ్యారం కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాపు గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మంజూరైన రేషన్ కార్డులు తప్ప గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయ లేదని గ్రామ ప్రజల అవసరాలను గుర్తించాలన్నారు.

ప్రజాలక్ష్యం

సంపాదకీయం

# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్నప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలిసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదారాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈచర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

# బంగారు తెలంగాణ దేవుడెరుగు, ఆరోగ్య తెలంగాణ నిర్మిద్దాం...

## తెలంగాణ రాష్ట్రంలో మోస్ట్ నెగ్లెక్టెడ్ ఇష్యూ ఏదైనా ఉందంటే అది ఆహార కల్తి మాత్రమే

చాలా వరకు ప్రతిపక్షాలు, స్వచ్ఛంద సంస్థలు ఇతరత్రా అంశాలపై పోరాటం చేస్తాయి. కానీ అత్యంత ముఖ్యమైన రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ఎఫెక్ట్ అయ్యే ఆహార కల్తీ గురించి చాలా జరగాల్సినంత ఉద్యమం జరగదు. అసలు కల్తీకి బలి గాని వ్యక్తి ఉండడంటే అతిశయోక్తి కాదు. దీనివల్ల చాలామంది లైఫ్ స్టైల్ డిసీజెస్‌కి గురవుతున్నారు. మన ఆహారపలవాట్లు మారిపోవడం, బిజీ బిజీ లైఫ్‌లో ఆహారం వండు కోవడం ఒక పెద్ద టాస్క్‌గా మారడం,చాలామంది అర్బన్, సెమీ అర్బన్, మెట్రోపాలిటన్ సిటీస్‌లో ఉండే ప్రజలంతా చాలా వరకు ఆన్లైన్లో ఫుడ్ ఆర్డర్ చేసి తింటున్నవారే. దీనివల్ల పెద్ద ఎత్తున ఫుడ్ అవుట్ లైట్స్ పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఎప్పుడైతే ప్రజలంతా ఆన్లైన్లో ఫుడ్ ఆర్డర్ చేసి తినడం మొదలుపెట్టారో అప్పుడే ఫుడ్ అవుట్ లైట్స్ ఈ అవకాశాన్ని తమ లాభాపేక్షకు పావుగా వాడుకోవడం మొదలుపెట్టాయి. ప్రభుత్వాలు సమర్థవంతంగా ఈ ఆహార కల్తీ ని ఎదుర్కోవడం అనేది అసాధ్యంగా మారింది. ఫుడ్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ వాళ్ళు ఎప్పుడు ఏ నగరంలో ఏ పట్టణంలో ఏ రెస్టారెంట్ లేదా ఏ ఫుడ్ అవుట్లెట్ పై దాడి చేసిన పెద్ద ఎత్తున కుళ్ళిన మాంసం, అపరిశుభ్రమైన వాతావరణం, వంటకు ఉపయోగించకూడని పదార్థాల వినియోగం ఎక్కువగా పట్టుబడడం, మనం గమనిస్తూ ఉంటాం. అంటే ఫుడ్ సెక్యూరిటీ అధికారులు చాలా అరుదుగా ఫుడ్ అవుట్ లెట్స్ పై, హోటల్ లపై, రెస్టారెంట్లపై దాడులు నిర్వహిస్తూ ఉంటారు. అయితే వాళ్ళు దాడులు నిర్వహించిన ప్రతిసారి ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం ద్వారా మనకు ఏం తెలుస్తుందంటే, ఆల్మోస్ట్ ప్రతిరోజు ఈ తంతు కొనసాగుతూనే ఉంటుంది. కేవలం దొరికిన వాడే దొంగ అన్న తంతుగా మారింది.

ప్రభుత్వాలు ఆహార కల్తీని సమర్థవంతంగా ఎదుర్కోలే నంత మాత్రాన మనమందరం ఆహార కల్తీకి గురి కావలసిన అవసరం లేదు. మనం కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, మన ఆహార అలవాట్లను మార్చుకోవడం ద్వారా ఒక మంచి ఫుడ్ కల్చర్‌ని పిల్లల్లో, మనలో ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఈ ఆహార కల్తీ నుంచి మనం కొంతలో కొంత బయటపడే అవకాశాలున్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

ఎట్టి పరిస్థితుల్లో బయటి ఆహారానికి అలవాటు పడకూడదు. వీలైనంత వరకూ ప్యాకేజ్ ఫుడ్‌ని వాడకూడదు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప, హోటలల్లో, ఫుడ్ అవుట్లెట్లలో ఆహారం తీసుకోకూడదు. ప్రతిరోజు ఖచ్చితంగా కుటుంబంతో కలిసి తినే ఒక మంచి సంప్రదాయాన్ని నెలకొల్పు కోవాలి. లంచ్ బాక్స్‌లో ఇంటి ఆహారాన్ని తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలి. ఇంటి ఆహారమే ఒంటికి మేలు చేస్తుంది అనే సత్యాన్ని మనందరం గ్రహించాలి. హెల్తి ఫుడ్‌ని ఒక ప్రివిలేజ్‌గా, ఒక గౌరవంగా భావించే రోజులు రావాలి. బయట రెస్టారెంట్లో ఫుడ్ అవుట్లలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఆహారం తినే వారిని చూస్తే వాళ్ళు ఆహార క్రమశిక్షణ లేని వ్యక్తులుగా చూసే సమాజం నిర్మించబడాలి. ఆహార కల్తీపై అందరూ, ముఖ్యంగా గృహిణులు కనీస అవగాహన పెంపొందించుకోవాలి. మద్యపానం, ధూమపానం, డ్రగ్స్ వినియోగం కంటే కల్తీ ఆహార పదార్థాలను భుజించడమే అత్యంత ప్రమాదకరమైన వ్యసనంగా పరిగణించే రోజులు రావాలి. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి చెడు చేస్తుంది. ఇవి కొంతమంది వ్యక్తులు మద్యం ప్రియులు, యువత మెయిన్‌గా మాదకద్రవ్యాలకు బలవుతున్నారు. ఆహార కల్తీకి బలయ్యే వారి కంటే చాలా ఎక్కువ. ఈ రోజుల్లో మద్యపానం, ధూమపానం, డ్రగ్స్ కాదు మన సమాజాన్ని నాశనం చేసేది ఆహార కల్తీ. ఆహార కల్తీ అనేది ఒక పెద్ద భూతం. ఇది ఒక స్లో పాయిజన్. మనకు తెలియకుండా, మనం రుచికరమైన ఆహార పదార్థాలు తింటూ చనిపోయే ఒక హృదయ విదారకమైన దుస్థితి. ఈ పరిస్థితి నుంచి మనం బయటపడాలంటే, ప్రభుత్వాల మీద, ప్రభుత్వాధికారుల మీద నిందలు వేస్తూ ఉండడం సరికాదు. ఆహార కల్తీపై పోరాటం చేస్తూనే మనలో ఒక మంచి "ఆహార క్రమశిక్షణ"ఏర్పాటు చేసుకోవ డమే దీనికి పరిష్కారం. "ఇంటి భోజనమే ఒంటికి మేలు" అనే నినాదాన్ని బలంగా ప్రజలకు తీసుకెళ్దాం. ఆరోగ్యభారతాన్ని ఆరోగ్య తెలంగాణను ఆరోగ్య సమాజా న్ని నిర్మిద్దాం.

శ్రీనివాస్ మోకెనపల్లి
రాష్ట్ర అధ్యక్షులు
రైట్ టు హెల్త్ ఫోరమ్
తెలంగాణ
9676713400



# తెలంగాణ ఆకాంక్షను చాటిన సకలజనుల సమ్మె

## - ఆనాటి ఘట్టానికి 14 ఏళ్లు పూర్తి...కెటిఆర్ ట్వీట్






(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు. సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు- శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. జౌర్ ఏక్ ధక్కా... తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42రోజుల పాటు- శాంతియుతం గా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, జౌర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు.





# కొండా సురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

## - ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వరంగల్, సెప్టెంబర్ 13 : వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి. భద్రకాళీ ఆలయ పాలక మండలి కమిటీ విషయంలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వ కుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడు తున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నిం చారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

# జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

- క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట
- కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు
- 22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల
- భారత ఆర్థికవ్యవస్థ 7.8 శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ




(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 : తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు.

# రేణు అగర్వాల్ హత్య కేసులో పురోగతి

- ఇద్దరు నిందితులను పట్టుకున్న పోలీసులు
- పనికి పెట్టుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కమిషనర్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్13 : నగరంలో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ హత్య కేసులో ఇద్దరు నిందితు లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను రాంచీలో పట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి మీడియాకు వివరించారు. హత్య అనంతరం నిందితులు క్యాబ్‌లో రాంచీకి పరారైనట్లు చెప్పారు. హాఫీజ్‌పేట నుంచి సికింద్రాబాద్ వెళ్లి అక్కడి నుంచి రైలులో రాంచీకి వెళ్దామనుకున్నారనీ.. అయితే అక్కడ పోలీసుల కదిలికలు చూసి క్యాబ్ తీసుకుని పరారయ్యారని వివరించారు. ఈ హత్యక్రమంలో సిపి పలు సూచనలు చేశారు. ఇంట్లో ఎవరినైనా ఇంట్లో పనికి పెట్టుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు. వారి నేపథ్యం గురించి ఆరా తీయాలని పేర్కొన్నా రు. మొత్తం 7 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారని చెప్పారు. రోల్డ్ గోల్డ్ నగలు చూసి ఇంట్లో భారీగా బంగారం ఉందని నిందితులు భావించారని తెలిపారు. కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న యువకు డు.. మరొకరు కలిసి ఆమెను చేతులు, కాళ్లు తాళ్లతో కట్టేసి.. చిత్రహింసలు పెడుతూ.. తలపై కుక్కర్‌తో కొట్టి హత్య చేశారు. నగదు, బంగారం దోచుకెళ్లారు. హత్య చేశాక.. అదే ఇంట్లో తాపీగా స్నానం చేసి.. యజమానికి చెందిన ద్విచక్ర వాహనంపైనే పరార య్యారు. కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం సాయంత్రం ఈ దారుణం చోటుచేసుకుంది. దీనిని సవాల్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకున్నారు.

# భారత్, చైనాలపై టారిఫ్‌ల విధించండి

## - జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి - ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటూ వెల్లడి

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

వాషింగ్టన్, సెప్టెంబర్ 13 : రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు, జి 7 దేశాలు అంగీకరించినట్లు తెలుస్తుంది. ఉక్రె యిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు-బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది.

# సింగరేణి యాజమాన్య వైఖరిపై గనులు, డిపార్ట్ మెంట్లలో ఏఐటియూసీ విస్తృత ప్రచారం

## - స్ట్రక్చర్ కమిటీ ఒప్పందాలపై సర్క్యులర్ల జారీలో జాప్యం పట్ల కన్నెర్ర

## - కొత్తగూడెం ఏరియా కార్మికులకు తెలిపిన యాజమాన్యం మొండి వైఖరి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం సెప్టెంబర్ 13 : సింగరేణి యాజమాన్య వైఖరిని అడుగడుగునా ఎండ గడుతూ బొగ్గుగనుల వద్ద, డిపార్టుమెంటు లలో గుర్తింపు కార్మిక సంఘం శనివారం విస్తృత ప్రచారం ప్రారంభించింది. ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు కొత్తగూడెం ఏరియాలో అన్ని మైన్ లు, డిపార్ట్మెంట్ లలో శనివారం గేట్ మీటింగ్స్ ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరగాల్సిన సీఎండీ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన కారణాలతో పాటు, పలు విషయాలును కార్మికులకు వివరించారు. గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో పలు కార్మిక సమస్యలపై రెండు సార్లు డైరెక్టర్ (పా), ఒకసారి సంస్థ సీఎండీతో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుండటం, మితిమీరిన రాజకీయ జోక్యంతో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలుకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు వారు వివరిస్తున్నారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి, విధి,విధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం, కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యధావిధంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు. ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ విషయంలో లాభాల వాటాకు ముడి పెడుతూ, యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని లాభాల వాటా కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా అనాడు ఏఐటీయూసీ పోరాటాలు చేసి సాధించిన హక్కు అని, ఇన్కమ్ టాక్స్, పేర్క్స్ రిటర్న్స్ విషయంలో దానికి సంబంధం లేకుండా కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్స్



యజమాన్యమే భరించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ పీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా ఇంతవరకు సర్క్యులర్ లు ఇవ్వలేదన్నారు. డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అన్ని కేడర్ స్కీమ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేయగా, వాటి మీద కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఓవర్మన్ ల ప్రమోషన్ పాలసీ పట్ల కూడా ఆదేశాలు జారీచేయలేదని ఖాళీలు లేవని తాత్సారం చేయడం పట్ల గుర్తింపు కార్మిక సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లరికల్ ఖాళీలు పూరించాలని, రెండు సంవత్సరాల నుండి కనీసం క్లర్క్ పోస్ట్ ల కోసం రాతపరీక్ష కూడా పెట్టకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ -1 ప్లే డే విధానం తీసివేసి కార్మికులకు పాత పద్ధతిలోనే ప్లే డే లు, పీ.హెచ్.డి, ఓటీ లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐ టీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు,గుమ్మడి వీరయ్య, ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్ , ఆర్ సీ హెచ్ పీ సహాయ కార్యదర్శి సురేందర్,జీకే ఓసి పిట్ కార్యదర్శి ఏం ఆర్ కే ప్రసాద్, మెంగెన్ రవి,సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, పీవీకే అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పవన్, భుక్య రమేష్,కర్రు రమేష్,గంగారాం, సుమన్,తిరుపతి, కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట బిఎంఎస్ ధర్నా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం, సెప్టెంబర్ 13: సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా 35శాతం ఇస్తూ,మిగతా డిమాండ్స్‌ను పరిష్కారం చెయ్యాలని కోరుతూ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం ఏరియా సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ పిలుపు మేరకు, సింగరేణిలో వివిధ దశలలో జరుగుతున్న అందోళనలో భాగంగా కొత్తగూడెం ఎరియా జీఎం ఆఫీస్ ముందు ధర్నా చేశారు. తర్వాత జీఎంకు డిమాండులతో కూడిన వినతి పత్రం అందజేశారు. కొత్తగూడెం ఏరియా బిఏంఎస్ ఇన్చార్జి పవన్ కుమార్ సమన్వయ కర్తగా వ్యవరించారు బిఏంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంటు మొగిలిపాక రవి, కార్యదర్శి నాగప్రసాద్, ముఖ్య నాయకులు రమేష్, సింగరి సురేష్ రావు, స్వప్న, రాజు, బడే రమేష్, సి.రఘు, పి.ఎన్.సురేష్ తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.



# కేటీకే 6 ఇంక్లైన్ లో కూలిన పైకప్పు

## - తీవ్రంగా గాయాలకు గురైన కార్మికుడు

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

భూపాలపల్లి, సెప్టెంబర్ 13: సింగరేణి భూపాలపల్లి ఏరియా కేటికే.6 గనిలో టాప్ రూప్ బోల్ట్ తో పాటు పైకప్పు కూలడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో టాప్ రూప్ బోల్ట్ తో పాటు పై కప్పు కూడా కూలడంతో రాదండి మండేయ్య అనే సింగరేణి కార్మికుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. జరిగిన ప్రమాదాన్ని వెంటనే గమనించిన సింగరేణి అధికారులు గాయపడ్డ కార్మికున్ని హుటాహుటిన భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేటీకే 6గనిలోని 15 లెవెల్ వన్ సిమ్‌లో విధులు నిర్వహిస్తున్న మొండయ్యపై ఒక్కసారిగాపై కప్పు నుండి 6 ఫీట్ల బండ ఆయన పై పడడంతో ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయింది. మోకాలు, తొంటి విరగటం జరిగింది. ప్రమాద విషయం తెలుసు కున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, మోటపలుకుల రమేష్‌లు పరామర్శించి జరిగిన సంఘటన విషయాలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జాతీయ లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన

## - రాజీ మార్గాన్ని ఎంచుకున్న కాక్షిదారులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, సెప్టెంబర్ 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌కు కక్షిదారుల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసారి జాతీయ లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన లభించిందని చెప్పారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షిదారులు పెద్దఎత్తున ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు. వైవాహిక వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకొని ఒక్కటైన దంపతులకు అవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గమని, చిన్న తగాదాలను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకుని స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలని కక్షిదారులకు సూచించారు. కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. కక్షిదారులకు పులిహోర, మంచినీటి సదుపాయాన్ని ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ



కార్యక్రమంలో మెజిస్ట్రేట్లు కె.సాయి, బి.రవికుమార్, వి.వినయ్ కుమార్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, పి.పివిడి లక్ష్మి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జే.గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.



# ఆదివాసీ బిడ్డకు సెంట్రల్ యూనివర్సిటీ లో సీటు

## - 30 వేల సాయం అందించిన ఐటీడీఏ పీఓ రాహుల్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాచలం, సెప్టెంబర్ 13 : నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసి యువకుడు పట్టుదలతో, ఏకాగ్రతతో మొక్కవోని దీక్షతో ప్రభుత్వ పాఠశాలలో చదివి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ హిస్టరీలో సీటు సంపాదించిన పాయం కాంతారావు తోటి విద్యార్థులకు స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకుడిగా నిలవడం చాలా సంతోషమని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం తన చాంబర్లో దుమ్ముగూడెం మండలం తాటివారిగూడెం గ్రామానికి చెందిన పాయం కాంతారావు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంఏ హిస్టరీలో సీటు సంపాదించాడని ఆయన చెప్పారు. ఎంఏ హిస్టరీ కోర్స్ చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా 30 వేల రూపాయల చెక్కును పీఓ రాహుల్ అందజేశారు. చెక్కు అందించిన అనంతరం యువకుడిని అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా తన ప్రతిభను వారికి తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని సూచించారు. తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని యువకుడికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.






# మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది 'ఎర్రజెండా'నే

## - నిజాం ప్రభుత్వాన్ని కూల్చిన ఘనత కమ్యూనిస్టులదే - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా

## - సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సాయుధపోరాట వారోత్సవ వేడుకలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, సెప్టెంబర్ 13 : మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల ఎర్రజెండానేనని, కమ్యూనిస్టులతో మమేకమై నాటి మట్టిమనుషులు సాగించిన విరోచిన పోరాట ఫలితమే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. సెప్టెంబర్ 11నుండి 17వరకు సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సందర్భంగా శనివారం భద్రాద్రి జిల్లా పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి పట్టణంలో ప్రదర్శన నిర్వహించి అమర జీవులు వృషారావు, నాదెండ్ల రామకోటయ్య, ఉప్పుశెట్టి ఖాదర్ బాబు స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పాత ఆర్డీఓ కార్యాలయం రోడ్ లో ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకులు నల్లమల్ల గురుప్రసాద్ చిత్రపటానికి, సీపీఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధి వెంకటేశ్వర్లు విగ్రహానికి నివాళులు అర్పించి సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ, తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని, దున్నేవాడికే భూమి నినాదం దేశవ్యాప్తం చేసిందని కొనియాడారు. మహత్తరమైన, త్యాగపూరితమైన సాయుధ పోరాటాన్ని మతపోరాటంగా చిత్రీకరిస్తూ నేటి ఆర్ఎస్ఎస్ వారసులుగా ఉన్న బీజెపీ లబ్దిపొందే కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ విలీనంకోసం జరిగిన నాటి సాయుధ పోరాటం నుంచి స్వరాష్ట్రంకోసం జరిగిన తొలిదశ, మలిదశ విరోచిత పోరాటంలో విజయాలు సాధించిన తెలంగాణ గడ్డపై మతోన్మాదుల ఆటలు సాగవన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడంకోసం ఆనాటి యావత్ సమాజం కమ్యూనిస్టు యోధులు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మోహియుద్దీన్, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి వారి నేతృత్వంలో ఉద్యమించిన తీరు ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటం ప్రపంచ ప్రజా ఉద్యమాలకు ఆదర్శమన్నారు. రజాకారుల రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేందుకు వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసింది కమ్యూనిస్టుల ఉద్యమేనన్నారు. ఆ మహత్తర పోరాటంలో 4500మంది యువ కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారని, వారి ప్రాణత్యాగ ఫలితంగానే పది వేల గ్రామాలకు విముక్తి లభించిందని అన్నారు. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేశారని, ఇంత పెద్ద మొత్తంలో భూమిని పంచిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదని, నాడు రైతాంగ పోరాటంలో పంచిన భూముల్లో నేటి పాలకులు మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. నాటి సాయుధపోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాపోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, వరక అజిత్, డీహెచ్పీఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు డీ.చెన్నయ్య, ప్రజాసంఘాల నాయకులు కొంగర అప్పారావు, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి హక్కులు-చట్టాలపై సెమినార్

## - పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాచలం, సెప్టెంబర్ 13 : భద్రాచలం నియోజకవర్గంలోని భద్రాచలం మండలం కేంద్రంలోని ఆదివాసి అభ్యుదయ భవన్‌లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటించిన రోజు సెప్టెంబర్ 13 సందర్భంగా శనివారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆదివాసి హక్కులు చట్టాలపై సెమినార్‌లో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆదివాసి హక్కులు చట్టాలపై అవగాహనపై ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ తమ హక్కుల పరిరక్షణ కోసం, ఉనికి కోసం, సంస్కృతి సంప్రదాయంను కాపాడుకునేందుకు ఆదివాసులందరూ ఐకమత్యంతో ఉండి పోరాడాలని తెలిపారు.

# అశోక్ వేముల కు ఘన సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, సెప్టెంబర్ 13 : జిల్లా కేంద్రంలోని జన్మభూమి నగర్‌లో అమేజింగ్ స్టార్ అశోక్ వేములని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎఫ్టిపిసి ఇండియా వివిధ రంగాలలో కృషి చేసిన అశోక్ వేముల ను సెప్టెంబర్ 19న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకోబోతున్నా సందర్భంగా అశోక్ వేముల కు బీసీ సమాజం పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అశోక్ వేముల అనేక షార్ట్ ఫిలిమ్స్ సాంగ్స్ లలో తన ప్రతిభను కనబరిచి ప్రేక్షకుల మన్ననలు అందుకుంటున్న శుభ సందర్భంగా ఆయనకి ఈ అవార్డు రావడం గర్వకార ణం గా ఉందని అన్నారు. అశోక్ వేముల రాను



న్న రోజుల్లో ఫిలిం ఇండస్ట్రీలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, గజ్జెల్లి ఎంకన్న, చెలిమెల అంజన్న, అంకం సతీష్, ఆరెంధుల రాజేశం, అఫ్రోజ్, నేరటి శంకరన్న, సత్యనారాయణ, ప్రభు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఇవ్వాలి

## - గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్

## - రాంనగర్, సీతానగర్, మల్లికార్జున్‌నగర్, కృష్ణ, లెనిన్‌నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని), సెప్టెంబర్ 13 : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం చూస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. మనకెందుకులే అనకుండా సమాజంలో బాధ్యతను కూడా ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలని అయన సూచించారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాంనగర్, సీతానగర్, మల్లికార్జున్‌నగర్, కృష్ణ, లెనిన్‌నగర్, 2ఏ మోరి, అర్‌సీవోఎ క్లబ్ ప్రాంతలలో 80 మంది సిబ్బందితో 08 టీమ్‌లను ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ ప్రాంతాలలో ఇండ్లలో సోదాలు చేసి అనుమానాస్పద వ్యక్తులను ప్రశ్నించారు సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించి అదేవిదంగా ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేశారు. అనంతరం అక్కడి స్థానికులతో ఏసీపీ, సీఐ లు మాట్లాడి ఆ ప్రాంతంలో ఉన్న సమస్యల ని తెలుసుకున్నారు. అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి గోదావరిఖని ఏసీపీ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది మీమీ ప్రాంతంలో నివాసం ఉ ంటున్నారని అన్నారు. కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలన్నారు. కొంతమంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి, మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం కలదన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వారితో పాటు గంజాయి అమ్మే వారిపై సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మీమీ కుటుంబం లో ఉన్న పిల్లల పై తల్లితండ్రులు, పెద్దలు దృష్టి సారించాలని వారి యొక్క ప్రవర్తన, స్నేహాలు, కదలికలు వారు ఫోన్ లలో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్ లైన్ గేమ్స్ ఆడుతున్నారా గమనించాలని, వారి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని, తమ తమ వాహనాలకు అన్ని ధ్రువీకరణ పత్రాలనువెంట ఉంచుకోవాలన్నారు ముఖ్యంగా యువత రేషన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేక లేకుండా డ్రైవింగ్ చేయడం మైనర్ డ్రైవింగ్ చేయడం చేస్తు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదం జరిగి ఎవరికైనా ఇబ్బంది కలిగితే బైక్ యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా వివరిస్తూ మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నామ ని ఏసీపీ అన్నారు. కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్‌లు, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష, టిజిఎస్‌పి ఎస్ఐలు నవీన్, రాజేష్, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టిజిఎస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి విడనాడాలి

## - కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి - యాజమాన్యం విధానాలతోనే స్ట్రక్చర్ సమావేశం బహిష్కరణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మందమర్రి, సెప్టెంబర్ 13 : సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం మొండి వైఖరిని అవలంబిస్తుందని యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం యాజమాన్యంతో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నిర్వహించిన సిఎండి స్థాయి స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. ఏరియాలోని కేకే 5 గని పై శనివారం యూనియన్ ఆధ్వర్యంలో గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ అధ్యక్షతన ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, యాజమాన్యం మొండి వైఖరి విడనాడకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం, పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లింపు, మారు పేర్లు, 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లాభాల ప్రకటన, 35 శాతం లాభాల వాటా చెల్లింపు తదితర డిమాండ్లను గుర్తింపు సంఘంగా తాము అడుగుతున్నప్పటికీ, యాజమాన్యం కమిటీలు వేసి, వాటిని కాలయాపన చేస్తుందని ఆరోపించారు. మెడికల్ బోర్డు నిర్వహించకుండా, గత నెల నిర్వహించిన మెడికల్ బోర్డులో మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులకు సూటబుల్ ఇవ్వకుండా, కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సింగరేణి ఉద్యోగులకు సొంత ఇంటి కల, పెర్క్స్ ఐటి మాఫీ, మారుపేర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిందని, కానీ నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కనీసం సింగరేణికి ఎంత లాభాలు వచ్చాయని తెలియకుండా, కార్మికులకు లాభాల వాట గురించి ఏమీ మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. బొగ్గు గనులు తెస్తామని చెబుతున్న ఆయన కార్మికులు



ఇచ్చినటువంటి హామీల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ జోక్యంతో సింగరేణి సిఎండి గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. తాము కార్మిక సమస్యలను అడుగుతుంటే యాజమాన్యం ఇంకోటి మాట్లాడుతుందని, అందుకే స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించామని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. కేకే 5 గని మేనేజర్ కార్మికులకు ఇబ్బందులు గురి చేస్తున్నాడని ఆరోపించారు. సమస్యలపై ధర్నా చేసిన, ఒక్కరోజు విధులకు హాజరు కాకపోయినా లెటర్లు ఇస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. సపోర్ట్ మెన్ కార్మికులతో నానా చాకిరి చేస్తున్నారని, మ్యాన్ పవర్ రావడం లేదని మిగతా కార్మికులపై పనిబారం మోపుతున్నారని ఆరోపించారు. తక్షణమే మేనేజర్ తన విధానాలు మానుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, ఏరియా నాయకులు సివి రమణ, పెద్దపల్లి బానయ్య, పిట్ కార్యదర్శులు సిహెచ్పి శర్మ, కే ఓదేలు, శ్రీనివాస్, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యంతో పక్కదారి పడుతున్న కార్మిక సమస్యలు

## - నూతన గనులు రాకుంటే సింగరేణి మనుగడకు ప్రమాదం - పాత పద్ధతిలో మెడికల్ బోర్డు నిర్వహించాలి

## - సమస్యలు పరిష్కరించకుంటేనే స్ట్రక్చర్ కమిటీ సమావేశం బహిష్కరణ - ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

భూపాలపల్లి, సెప్టెంబర్ 13: సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యంతోనే కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం జరుగుతున్నదని సింగరేణి గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటియుసి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, సింగరేణిలో నూతన గనులు రాకుంటే సింగరేణి మనుగడకు ప్రమాదం పొంచి ఉందన్నారు. గతంలో గుర్తింపు సంఘంతో జరిగిన స్ట్రక్చర్ మీటింగులో జరిగిన ఒప్పందాలను పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని, అందువల్లనే హైదరాబాదులో సీఎండి స్థాయిలో శుక్రవారం ఏర్పాటు చేసినా స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించడం జరిగిందన్నారు. గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘంతో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డైరెక్టర్ (పా), ఒకసారి సంస్థ సి.ఎం.డితో పలు అంశాల మీద చర్చ జరిగిన సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని, వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తున్నదని అయన చెప్పారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇస్తున్న యాజమాన్యం, వాటి అమలుకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ, కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తుందని అయన విమర్శించారు. సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధి, విధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీలో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదన్నారు. మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని రాజ్ కుమార్ మండిపడ్డారు. ఎప్పటిలాగే యధావిధంగా మెడికల్ బోర్డు నిర్వహించాలని అయన డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక



సంవత్సరానికి సంబందించిన వాస్తవ లాభాలు ప్రకటించి, అందులో నుండి 35శాతం కార్మికులకు లాభాల వాటా వెంటనే ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. ఇన్కమ్ టాక్స్, పేర్క్స్ విషయంలో లాభాల వాటాకు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని, కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్స్ యజమాన్యమే భరించాలని అయన డిమాండ్ చేశారు. ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీని తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈపీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా యజమాన్యం ఇంతవరకు సర్క్యులర్ లు ఇవ్వలేదన్నారు. డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా, దానిపై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి మానుకొని స్ట్రక్చర్ మీటింగులో అంగీకరించిన హామీలకు సర్కులర్ జారీ చేసి సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేయడానికైనా వెనుకాడేది లేదని రాజ్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, ప్రైవేట్ కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, నాయకులు దేవా, గణేష్, స్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేస్తా

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, సెప్టెంబరు 13 : పెన్షనర్ల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ సంఘ కార్యవర్గం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛము అందించి పరిచయమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్లు సమాజ మార్గదర్శకులని, వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్, హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, గౌరిశెట్టి విశ్వనాథం, ఎం.డి.యాకూబ్ తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి, సహాయ అధ్యక్షుడు బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ యూసుఫ్, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, కట్ట గంగాధర్, ఎం.డి.ఇక్బాల్, జాఫర్, యాకూబ్ హుస్సేన్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు, రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (అమెరికా) అధ్యక్షులు

## - మొహిందర్ సింగ్ గిల్జియాన్ సన్మానించిన కొత్వాల

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, సెప్టెంబర్ 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పర్యటనకు వచ్చిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (అమెరికా) అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జియాన్ ను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శనివారం ఘనంగా సన్మానించారు. పాల్వంచ మండలం పరిధి సీతానగర్ కాలనీలోని శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి ఆహ్వానం మేరకు పాల్వంచకు వచ్చిన మొహిందర్ సింగ్ ను కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను శాలువా,బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ అమలు

## - రౌడీషీటర్ బండి శ్రీకాంత్ పై పీడి యాక్ట్

## - జగిత్యాల ఎస్పి అశోక్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, సెప్టెంబరు 13 : జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండి అలియాస్ తరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించినా, శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తునిగా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగిందన్నారు. ఇట్టి నిందితునిపై గతంలో హత్య, పలు హత్యయత్నంలు, దొంగతనాలు, బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగిందని తెలిపారు. సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ కూడా అమలు చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# అన్నారం శివారులో భూకబ్జాలు

## - పత్రికల్లో వార్తలు వచ్చినా స్పందించని ఫారెస్ట్ అధికారులు

## - ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, సెప్టెంబర్ 13 : పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం గ్రామశివారులో ఫారెస్ట్ భూములపై అక్రమాలు కొనసాగుతున్న విషయం పలు పత్రికల్లో ప్రచారమై పెద్ద ఎత్తున వెలుగులోకి వచ్చినప్పటికి ఫారెస్ట్ అధికారులు మాత్రం స్పందించకపోవడం అధికారులపట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలువురి దృష్టికి ఈ అక్రమాలు వెళ్లాయి. భూములు దున్ని సాగు చేస్తున్నారు. చెట్లు నరికి తరలిస్తున్నారు, గుంపులు కట్టి ఆక్రమిస్తున్నారు అన్న వివరాలు బహిరంగంగానే ప్రచారమయ్యాయి. అయినా సంబంధిత అధికారులు గ్రామానికి వచ్చి తనిఖీ చేయకపోవడం, ప్రజల ఫిర్యాదు లను పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.



# మంత్రి వివేక్ తో సమావేశమైన ఏరియా జిఎం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మందమర్రి, సెప్టెంబర్ 13 : ఏరియా నూతన జిఎంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్.రాధాకృష్ణ శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మంత్రి నివాసంలో రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎం మంత్రి వివేక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిఎం రాష్ట్ర మంత్రి వివేక్ తో సమావేశమై, ఏరియా స్థితిగతులను మంత్రికి వివరించారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన జిఎంకు ఘన సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మందమర్రి, సెప్టెంబర్ 13 : ఏరియా నూతన జిఎంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎన్.రాధాకృష్ణను శనివారం పలువురు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణను శాలువాతో ఘనంగా సన్మా నించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉ పాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహంత్ అర్జున్ కుమార్, నాయకులు ఓరగంటి సురేం దర్, శ్రీరామ్మోజు సాయితేజ లు పాల్గొన్నారు.



# కుక్కల గూడూరు, వేమునూరు రైతులకు యూరియా పంపిణీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, సెప్టెంబర్ 13 : పాలకుర్తి మండలంలోని కుక్కల గూడూరు వేమునూరురైతులకు శనివారం 480 యూరియా బస్తాలను 96 నానో బాటిల్స్‌ను క్లస్టర్ ఏఈఓ జె.సుష్మ సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. రైతులు అవసరం మేరకే యూరియా వాడాలని నిలువచేసి సాటి రైతులకు ఇబ్బంది కలిగించవద్దని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ కోరారు. సన్న చిన్న కారు రైతులకు నానో యూరియా వాడకం అధిక దిగుబడులు లాభాలపై వివరించడం జరిగిందని అన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి, సెప్టెంబర్ 13 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. బ్లూమ్స్ అకాడమీ గాజుల రామారం అకాడమీలో మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 16 మంది విద్యార్థులు బెంగళూరులో జరుగుతున్న నేషనల్ కరాటే ఛాంపియన్షిప్‌కు ఎంపికయ్యారు, బెంగళూరు వెళుతున్న తరుణంలో వారిని టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నేత సొంటి రెడ్డి పున్నారెడ్డి అభినందించారు. శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో విద్యార్థు లకు ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్‌లో రానించి,అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావా లని అందుకు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

# బూర్గుల చిరస్మరణీయ నేత

**- వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకున్న సిఎం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, సెప్టెం బరు 13 : డాక్టర్ బూర్గుల రామ కృష్ణా రావు హైదరా బాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బహు భాషావేత్త గా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా రాష్ట్రానికి అందించిన సేవలను ఆయన వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు.రెవెన్యూమంత్రిగావినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికిచట్టబద్ధతకల్పించిభూసంస్కరణలకు నాందిపలికారన్నారు.

# పట్టణంలో పర్యటించిన రాష్ట్ర మంత్రి వివేక్

**పలువురు బాధిత కుటుంబాల పరామర్శ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మందమర్రి, సెప్టెంబర్ 13 : రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం మార్నింగ్ వాక్ లో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో పర్యటించారు. పట్టణంలోని 19వ వార్డు చెంచుకాలనీలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు పలు గృహాలు నీటితో నిండడం వలన పడిన ఇబ్బందులను స్థానిక మహిళలు మంత్రి వివేక్ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులుతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాషా ను,14వ వార్డు నాయకుడు కనకం రామకృష్ణ లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలు కాగా వారిని పరామర్శించారు. 15వ వార్డు కోలా అరుణ్ కుమార్, మారుతి నగర్ మంచికట్ల శంకరయ్య లు అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, నేరువట్ల శ్రీనివాస్, పైడిమల నర్సింగ్, మంకు రమేష్, సోత్కు ఉదయ్, ఆకారం రమేష్, బండి సదానందం, కనకం రాజు, మాయ తిరుపతి, రాయబారపు కిరణ్, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, రాచర్ల గణేష్, చోటే మియా, సురేందర్, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

**- మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం**

(ప్రజాలక్ష్యం బ్యూరో)




మంచిర్యాల, సెప్టెంబర్ 13 : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) మంచిర్యాల జిల్లా నాలుగో మహాసభలను మంచిర్యాల పట్టణంలో నిర్వహించారు. ముందుగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. అనంతరం దాసరి రాజేశ్వరి అధ్యక్షతన మహాసభ ప్రారంభమయింది. ఈ మధ్యకాలంలో మరణించిన అమరవీరులకు సంతాపం తెలిపారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మహాసభలో చర్చించడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 యేండ్ల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా, పాఠశాలల్లో ఉదయం టిఫిన్లు పెట్టాలని ఒత్తిడి చేయడం వల్ల కార్మికులు సుమారు 80 వేల నుంచి 1 లక్ష రూపాయలు అప్పు చేసి టిఫిన్లు పెట్టారని తెలిపారు. ఆ టిఫిన్ బిల్లులు, జీతాలు నేటికీ చెల్లించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని గద్దనెక్కిందని, నేటికీ సంవత్సరంన్నర గడిచినప్పటికీ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కూడా 9 నెలల కోడిగుడ్ల బిల్లులు, 9,10 విద్యార్థుల మెనూ చార్జీలు, 4 నెలల చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఒకవైపు కూరగాయాల ధరలు, నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెరుగుతున్న విద్యార్థుల మెనూ ఛార్జీలు మాత్రం పెంచడం లేదదన్నారు.

# వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 : కొమరంభీం జిల్లా ఆసిఫాబాద్, వాంకిడి మండల ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడ్డ మండల అధ్యక్షుడు ఎలగందుల సందీప్, ప్రధాన కార్యదర్శి వివేక్, కోశాధికారి హమిద్ ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లాల సభ్యులతో నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర జిల్లా నాయకులు అనంతరం రాష్ట్ర నాయకులు ప్రవేశ పెట్టిన కుటుంబ భరోసా పథకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం హైదరాబాదులో నిర్వహించే ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించారు. రాబోయే రోజుల్లో కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం. అధునిక పరికరాలపై ఫోటో గ్రాఫర్స్ అవగాహన పెంచుకోవచ్చని ఫోటో గ్రాఫీ రంగానికి మరింత ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫోటో వీడియో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్ ,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అప్పసు రామన్న, ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, రొమాంటిక్ స్టూడియో అధినేత బీర్పూరి సాయి కుమార్ మంచిర్యాల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సత్యనారాయణ, మంచిర్యాల కుటుంబ భరోసా ఇంచార్జ్ ,నూనె సురేష్, కొమరంభీం జిల్లా అధ్యక్షుడు సమీర్, ప్రధాన కార్యదర్శి నీలి సతీష్, కోశాదికారి రాచర్ల వినయ్, జిల్లా ఉపాధ్యాక్షులు వావిలాల రాజు, జిల్లా మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ సభ్యులు పాల్గొన్నారు.






# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో గల ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐఎఎస్ పరికిపండ్ల నరహరి నిర్మించిన ఆలయ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆలయ ఫౌండేషన్, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే తపనతో ఆలయ ఫౌండేషన్ వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మానవ శరీరంలో అన్ని అవయవాలలో కంటే చూపు చాలా ముఖ్య మని, కంటి చూపు సరిగా ఉంటే మనిషి తన పని తాను చేసుకోగలడని తెలిపారు. ఈ ప్రాంతంలో కంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీ యమని, ఆలయ ఫౌండేషన్ స్థాపకులకు ధన్యవాదాలు తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని, త్వరలో తిర్యాణి మండలంలో కంటి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించేందుకు ముందుకు రావడం సంతోషమని తెలిపారు.

వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై జాగ్రత్త తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. నివాస ప్రాంతాలలో ఉన్న పాత వస్తువులను తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలను అరికట్టవచ్చని తెలిపారు.

# చిక్లి వాగులో పడి నలుగురు మృతి

**- వాంకిడి మండలం దాబా గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు**

**- కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఆసిఫాబాద్, సెప్టెంబర్ 13 : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండలం దాబా గ్రామంలో వాగులో మునిగి నలుగురు మృతి చెందిన సంఘటనలో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దాబా గ్రామ శివారులోని చిక్లి వాగులో ప్రమాదవశాత్తు చనిపోయి నలుగురు మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉ న్నాయి... దాబా గ్రామ శివారులోని చిక్లి వాగులో అదే గ్రామానికి చెందిన ముహార్లే నిర్మల (30), మొహర్లే గణేష్(12), వడై మహేశ్వరి (10), ఆదే శశికళ (10)లు మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. పొలం పనుల కోసం వెళ్లినవారు నీటి అవసరాల కోసం వాగు వద్దకు వెళ్ళగా మొదట ముగ్గురు చిన్నారులు నీటిలో మునగగా వారిని కాపాడే ప్రయత్నంలో మోహర్లే నిర్మల సైతం నీటిలో మునిగి మృతి చెందింది. కాగా మొహార్లే నిర్మల(35), మోహర్లీ గణేష్ (12) ఒక కుటుంబానికి చెందిన వారు కాగా, వడై మహేశ్వరి (9), ఆదే శశికళ(9) మరో కుటుంబానికి చెందినవారు. ఈ విషయం తెలుసుకున్న వాంకిడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# యూరియా కోసం రైతుల పోరాటం

**- బీబీపేటలో పోలీస్ స్టేషన్‌లో టోకెన్ల పంపిణీ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కామారెడ్డి, సెప్టెంబరు 13 : కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేక పోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టోకెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్‌కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలిం చారు. ఆయన కోలుకున్నట్లు స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్‌కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యా ప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతు న్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండీతిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

**- సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి**

**- సుప్రీం ధర్మాసనం సూచన**

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 : పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారిం చింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపో కుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేం దుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

# నగరంలో పలుచోట్ల వర్షం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13 : హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరింది. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారుల ఇక్కట్లు పడుతున్నారు. రాగల రెండు గంటల్లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, రసూల్‌పుర, సోమాజిగూడ, మల్కాజ్‌గిరి, కంటోన్మెంట్, తిరుమలగిరి, అల్వాల్‌లో వర్షం కురుస్తోంది. నిరంత రాయంగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లు తున్నాయి. ఈ మేరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలంటూ.. జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. కాగా, జీహెచ్ఎంసీ, హైడ్రా మాన్సూన్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధం అవుతు న్నాయి.

# ఇంటర్ బోర్డు భూముల ఆక్రమణ

**- ఆక్రమణలు కూల్చేసిన హైడ్రా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13 : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధి సర్వే నంబర్ 217లోని 12 ఎకరాల భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. 2011లో ఈ భూములను బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్‌కు ప్రభుత్వం కేటాయించింది. వీటిని ఇటీవల ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టింది. ఈక్రమంలో ఫిర్యాదు అందుకున్న హైడ్రా చర్యలు తీసుకుంది. శనివారం పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.



## విద్యార్థులకు సన్మార్గం చూపించే దైవం గురువు

### - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 14 : విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువువని బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల నందు కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నిస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ క్యూఎంఆర్ఎస్ఎంఎ ఆధ్వర్యంలో నిర్వహించిన, సీనియర్ కరెస్పాండెంట్స్ అవార్డ్ సెర్మోని 2025 వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, సమాజంలో బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై చిన్నారులు చేసిన నాటకాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



## మనలోని భావాలకు భాష్యం చెప్పే కళ ఫోటోగ్రఫీ

### - ఏఆర్ క్యాప్చర్స్ ప్రారంభోత్సవంలో
### - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 14 : మనలోని భావాలకు భాష్యం చెప్పే కళ ఫోటోగ్రఫీ అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరినగర్లో కె.అభిషేక్ రెడ్డి జి.రాకేష్‌ల అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏఆర్ క్యాప్చర్ స్టూడియోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనలోని భావాలకు భాష్యం చేప్పే కళ ఫోటోగ్రఫీ అని, యువకులు అభిషేక్ రెడ్డి, రాకేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ఏఆర్ క్యాప్చర్స్ మరిన్ని శాఖలకు విస్తరిస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మాధవరం రోజాదేవి, రంగారావు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మల్లేష్ గౌడ్, అజమ్, మెట్ల శ్రీను, శశిధర్, బండ మహేందర్, వెంకటేష్, యాదగిరి, అమర్నాథ్, లక్ష్మణ్ బక్క, బిఎస్ఆర్ నాని, సయ్యద్ సాజిద్, మనోజ్, విఘ్నేష్, ఖయ్యూమ్, మహిళల నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి యూరియా అందించడంలో కేంద్రం విఫలం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జమ్మికుంట, సెప్టెంబర్ 13 : తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సేద్యానికి సంబంధించి రైతులకు యూరియా అందిం చడంలో క్రేంద ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వైఫల్యం వల్లనే రైతులు ఇబ్బంది పడుతు న్నారురని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నులు పై చిలుకు వుండగా మన రాష్ట్రానికి ఐదు లక్షల టన్నుల మాత్రమే వచ్చాయని క్రేంద ప్రభుత్వం వైఫల్యం కారణంగానే రైతులకు రావాల్సిన యూరియా అందకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వుందన్న ఓకే ఒక ఉద్దేశ్యంతో బిజెపి ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై కక్ష్యతో రైతులను ఇబ్బంది పెట్టడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభు త్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన వాటా యూరియా రైతులకు వెంటనే అందించాలని లేనిపక్షంలో బిజెపి ఎంపీలను ముట్టడిస్తామని హెచ్చరించారు.



## జాతీయ రహదారిపై గుంతలు పూడ్చిన పంచాయతీ సిబ్బంది

### - కొంతమేర ప్రమాదాలకు నివారింపు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 13 : కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా జాతీయ రహదారి ఎన్‌హెచ్ 353సీ మూల మలుపు వద్ద ఉన్న గుంతలు గ్రామ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ కార్యదర్శి శగిర్‌ఖాన్ తమ సిబ్బందితో గుంతల నిండా సిమెంటు, కంకరతో గుంతలు పూడ్చించారు. అధిక సంఖ్యల వాహనాలు రావడంతో వాహ నదారులు ప్రమాద బారిన పడే అవకాశం ఉన్నందున గుంతలు పూడి చేశారు.

# సింగరేణి సంస్థలో ఓసిపిలో మహిళలకు అవకాశం

### ఆపరేటర్లుగా దరఖాస్తులకు ఆహ్వానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కోల్‌సిటి (గోదావరిఖని), సెప్టెంబర్ 13 : సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి ఎంపిక కోసం దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. మైనింగ్ రంగంలో మహిళల సాధికారత, సమాన అవకాశాలు, మానవ వనరుల సమర్థ వినియోగంలో భాగంగా సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు శనివారం సింగరేణి యాజమాన్యం అన్ని గనులకు, డిపార్ట్మెంట్లకు సర్క్యులర్ విడుదల చేసింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరాల లోపు వయసు ఉండి కనీసం ఏడవ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఆగస్టు 2024 కన్నా ముందు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కూడా యాజమాన్యం పేర్కొంది .పై అర్హతలు గల మహిళా ఉద్యోగులు ఇవ్వబడిన నమూనాలో అప్లికేషన్లు పూర్తి చేసి సంబంధిత గని మేనేజర్ లేదా శాఖాధిపతికి లేదా జనరల్ మేనేజర్ కు అందజేయాలని సూచించారు.దరఖాస్తుల స్వీకరణ తర్వాత జనరల్ మేనేజర్ సిపిపి నేతృత్వంలోని ఒక కమిటీ దరఖాస్తులను పరిశీలించి కనీస అర్హతలు గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థులు సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పొందాల్సి ఉంటుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారిని ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో సంబంధిత ఏరియాలకు పంపించడం జరుగుతుంది.

# సొంతింటి వైపే కార్మికుల మొగ్గు

### - రంభ కావాలా! ఊర్వశి కావాలా అంటూ కార్మికుల కోరికను అపహాస్యం చేస్తున్న హెచ్ఎంఎస్ నేత
### - మీడియా సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




గోదావరిఖని టౌన్, సెప్టెంబర్ 13 : సీఐటీయూ చేపట్టిన ఓపెన్ బ్యాలెట్ కార్యక్రమంలో సింగరేణి కార్మికులంతా సొంతింటి వైపే మొగ్గు చూపారనీ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐటీయూ ఆర్జీ-1 కార్యదర్శి మెండె శ్రీనివాస్‌తో కలిసి రాజారెడ్డి మాట్లాడుతూ ఈనెల 11,12 తేదీలలో కార్మికుల చిరకాల కోరిక సొంతింటి కలపై సీఐటీయూ చేపట్టిన ఓపెన్ బ్యాలెట్ కార్యక్రమంలో ఆర్జీ-1లో 3,180 మంది కార్మికులు సొంతిల్లు కావాలని ఓట్లు వేసారని, 45 ఓట్లు మాత్రమే క్వార్టర్ కావాలని ఓటు వేసారనీ వెల్లడించారు. హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ రంభ కావాలా! ఊర్వశి కావాలా అంటూ సింగరేణి కార్మికుల చిరకాల కోరికను అపహాస్యం చేస్తూ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. గత మూడు సంవత్సరాలుగా సీఐటీయూ సింగరేణి వ్యాప్తంగా సొంతింటి కలపై పోరాటాలు చేస్తూ వస్తోందని, అందులో భాగంగా చేపట్టిన బ్యాలెట్ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా 21,836 వేల మంది కార్మికులు ఓట్లు వేసారన్నారు. కాగా ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ తాము చేపట్టిన బ్యాలెట్ కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తూ, గనుల లోపలికి రాకుండా కిలో మీటర్ దూరంలోనే ఆపడం జరిగిందన్నారు. యాజమాన్యం, యూనియన్లు అడ్డుకోవాలని చూసినా 80 శాతం మంది కార్మికులు ఓట్లు వేసారనీ, లేదంటే ఇంకా ఎక్కువ మంది కార్మికులు ఓటు వేసేవారన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల సొంతింటి కల నెరవేర్చడానికి సిద్ధంగా ఉందనీ, గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం కలిసివస్తే జాయింట్ యాక్షన్ కమిటీ వేసి పోరాడుదామని ప్రకటించారు. అలాగే సొంతింటి కల సాకారం కోసం, లాభాల వాటా ప్రకటన కోసం, ఇతర సమస్యలపై ఈనెల 15న అన్ని జిఎం కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఆ యూనియన్ నాయకులు బిక్షపతి, ఆరేపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, వేణుగోపాల్ రెడ్డి, ఎస్కే గౌస్, అనబోయిన శంకర్, వంగల శివరాం రెడ్డి, జలగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

### ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న జాదవ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని), సెప్టెంబర్ 13 : ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్‌మెంట్ బొగ్గు రవాణా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ అన్నారు.అర్జీవన్ జిఎం.డి.లలిత్ కుమార్ ఆద్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ.డి) కోల్ మూవ్‌మెంట్ బొగ్గు రవాణా చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న జాదవ్ పవర్ హౌజ్ కాలనీ శ్రీ దుర్గ మాత దేవాలయం పార్క్‌లో శనివారం కొబ్బరి మొక్కలు నాటారు. జిడికే.5 ఓపెన్ కాస్ట్ కూడా సందర్శించారు.జి.ఎం.క్వాలిటి డిపార్ట్మెంట్ అధికారులు ఈ.డి కి శాలువ కప్పి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఈ.డి.వెంకన్న జాదవ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గును తీసే ప్రక్రియలో భాగంగా బొగ్గును రవాణా చేసే ప్రక్రియలో భాగంగా కొంత ప్రకృతికి విఘాతం అవుతుందన్నారు. దాన్ని పూడ్చుడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కనీసం మనిషికి 100 మొక్కలు నాటి సింగరేణి పరిసర ప్రాంతాలను హరిత వనాలుగా స్వచ్ఛమైన ప్రాణవాయును ఇచ్చె ప్రకృతి వనరులు మార్చాలని తెలిపారు. మానవ మనుగడ కోసం ప్రకృతిని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని,ఈరోజు మనం నాటే మొక్కలు వృక్షాలుగా మారి భవిష్యత్ తరాలకి ప్రాణవాయువును ఇస్తాయన్నారు. అదే విధంగా వాతావరణ సమతుల్యతను కాపాడుతాయని అనేక జీవజాతులకు ఆవాస కేంద్రాలుగా మారుతాయని తెలిపారు. ఆలాగే జిడికే.5 ఓపెన్ కాస్ట్ కుడా సందర్శించారు. ఓపన్ కాస్ట్ గనిలో జరుగుతున్న పనులను పరిశీలన చేసారు బొగ్గు తీయు క్రమంలో రక్షణ అధిక ప్రాదాన్యత ఇచ్చి నాణ్యతతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ జిఎం డి. లలిత్ కుమార్, జియం క్వాలిటి మజుందార్, ఓసి5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డీజిఎం ఫారెస్ట్రీ బానోత్ కర్ణ, డిజియం క్వాలిటి హరిసింగ్, మేనేజర్స్ రమేష్, అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పోనగోటి శ్రీనివాస్ అధికారులు సురేందర్ రాజు, బ్రహ్మాజీ, దీటి చంద్రమౌళి, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మంచిర్యాల, సెప్టెంబర్ 13 : సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డిసిపి ఎ భాస్కర్ తో కలిసి దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామ గిరిజనులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని, దాడులకు పాల్పడకూడదని తెలిపారు. ఈ నెల 12వ తేదీన శుక్రవారం దండేపల్లి మండలం దమ్మన్నపేట, మామిడిగూడ గ్రామాలలో జరిగిన ఘటనపై దమ్మన్నపేట గ్రామ గిరిజనులతో సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా సామరస్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. అటవీ ప్రాంతాలలో కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్మెంట్ క్రింద గిరిజనులు వెదురు పంట సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రాంతాలలోని గిరిజనులు అటవీ భూములలో వెదురు పంట సాగు చేసేందుకు గుంతలు త్రవ్వడం, మొక్కలకు నీటిని అందించడం, యూరియా ఇతర పనులకు నిధులు మంజూరు చేయడమే కాకుండా వెదురు పంటను విక్రయించుకుని ఆదాయం పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, గిరిజనులు ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భౌతిక దాడులకు పాల్పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గిరిజనుల ప్రతినిధులు పాల్గొన్నారు.



## అశ్రఫ్ కుటుంబానికి ఎమ్మెల్యే దంపతుల పరామర్శ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, సెప్టెంబర్ 13 : రామగుండం పట్టణవాసి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రధాన అనుచరుడు అశ్రఫ్ ఖాన్ తండ్రి మృతిచెందగా శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ పెద్ద అందరిని విడిచి వెళ్లినప్పటికీ అధైర్య పడవద్దని బాధాకరమైనప్పటికీ మనతో గడిపిన క్షణాలు సజీవంగా ఉంటాయని అశ్రఫ్ ఖాన్ కుటుంబానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ మనోధైర్యాన్ని కల్పించారు.



## రబీ సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31లోగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, సెప్టెంబర్ 13 :2024-25 రబీ సీజన్‌కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సిఎంఆర్ లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సిఎంఆర్ లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారు లు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని ప్రతి రోజు మిల్లింగ్ చేసి సిఎంఆర్ చేయాలని, గడువులోగా సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయాలని, పూర్తి చేయని యెడల రైస్ మిల్లులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్.సి. అభివృద్ధి అధికారి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, సెప్టెంబర్ 13 : కామారెడ్డి జిల్లాలో ఎస్.సి. కార్పొరేషన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టి.దయానంద్ బదిలీపై నిర్మల్ జిల్లా ఎస్.సి.అభివృద్ధి అధికారి (డిఎస్‌సిడిఓ)గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. దయానంద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, క్రమశిక్షణతో పనిచేస్తూ, షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.



## యోగ శిక్షకురాలికి మాజీ ఎమ్మెల్యే సన్మానం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, సెప్టెంబర్ 13 : దేగాం గ్రామానికి చెందిన యోగ శిక్షకురాలు వెంకటోళ్ల స్రవంతి మూడు సంవత్సరాల నుండి యోగ శిక్షకురాలి వివిధ యోగ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో, తన యొక్క ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయిలో అదిలాబాద్ లో జరిగిన 6వ రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో నిర్మల్ జిల్లా నుండి పాల్గొని నాలుగవ స్థానంలో నిలిచారు. నిన్న జరిగిన నిర్మల్ జిల్లా స్థాయియోగ పోటీలు తానూర్ మండల కేంద్రంలోని ఎమ్ఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా స్థాయి నాలుగవ యోగ మహిళల సీనియర్ వయస్సు స్థాయిలో కేటగిరి (డీ)లో ప్రథమ స్థానంలో వచ్చిందుకు. యోగ అశోషియన్ ఆధ్వర్యంలో వెంకటొళ్ళ స్రవంతికీ మేమోంటో, షీల్డ్‌తో బహుకరించారు. అందులో భాగంగా శనివారం మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డీ నివాసంలో విడీసి ఆధ్వర్యంలో ఆమెకు సన్మానం చేశారు. అంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పడం జరిగింది.ప్రతి ఒక్కరు తమ వంతు రోజూ వారీ జీవన విధానం లో ఉదయపు నడక, యోగ ఆసనాలు చెయ్యడం వలన మనిషీ శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉంటారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విడీసీ చైర్మన్ టేకుల లింగాన్న, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ జడ్పటిసి సూర్యం రెడ్డీ, అభిమా నులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## మీరు ఎంతకాలం బతుకుతారో ఇలా తెలుసుకోవచ్చు

మన వేళ్ల గోళ్లలోనే మొత్తం మన జీవిత రహస్యం దాగి ఉందని మీకు తెలుసా? మీ వేలి గోళ్లు ఎంత వేగంగా పెరుగుతాయో దాని ఆధారంగా మీ జీవితకాలం అంచనా వేయవచ్చని హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో జన్యుశాస్త్రంలో నిపుణుడు డాక్టర్ డేవిడ్ సింక్లైర్ తెలిపారు. మన శరీరం కొత్త, ఆరోగ్యకరమైన కణాలను ఉత్పత్తి చేసే రేటుకు గోళ్ల ఆరోగ్యం కీలక సూచిక అని తెలిపారు. ఇది ఎంత త్వరగా జరిగితే, వయస్సు సంబంధిత క్షీణత నుండి మనం రక్షించబడే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఓ పాడ్ కాస్ట్ లో డేవిడ్ మాట్లాడుతూ..మీ గోళ్ల పెరుగుదల రేటు మీరు వృద్ధాప్యం అవుతున్నారా లేదా అనేదానికి సంకేతమని తెలిపారు. 1979లో జరిగిన ఒక అధ్యయనాన్ని డేవిడ్ ప్రస్తావించారు. ఆ అధ్యయనంలో భాగంగా సైంటిస్టులు వందలాది మంది గోళ్లకు చిన్న కొలత టేపులను అతికించి కొన్ని సంవత్సరాల పాటు వాటి పెరుగుదలను ట్రాక్ చేశారు. 30 సంవత్సరాల ఏజ్ నుండి వారపు వేలుగోళ్ల పెరుగుదల రేటు సంవత్సరానికి 0.5 శాతం తగ్గిందని సైంటిస్టులు కనుగొన్నారు. గోళ్లు దీని కంటే వేగంగా పెరుగుతుంటే, మీ వయస్సులో ఉన్న ఇతర వ్యక్తుల కంటే మీరు వాటిని తరచుగా కత్తిరించాల్సి వస్తే మీరు సగటు కంటే నెమ్మదిగా వృద్ధాప్యం చెందుతున్నారనడానికి ఇది సంకేతం కావచ్చు అని అధ్యయన పరిశోధకులు సూచించారు. తన గోర్లు వాటి పెరుగుదలలో మందగమనం చెందుతున్నాయా లేదా అనే దానిపై తాను శ్రద్ధ వహిస్తానని, తన గోళ్లను కత్తిరించుకోవాల్సిన ప్రతిసారీ తాను ఎంత తరచుగా తన గోళ్లను కత్తిరించుకున్నానని అని ఆలోచిస్తూ ఉంటానని డేవిడ్ తెలిపారు. మన వయసు పెరిగే కొద్దీ రక్త ప్రసరణ మందగించడం వల్ల వయస్సు గోళ్ల పెరుగుదలను ప్రభావితం చేస్తుందని,అంటే గోళ్లకు పెరుగుదలకు ఆజ్యం పోసే పోషకాలు తక్కువగా లభిస్తాయని తెలిపారు. దీనికి అనేక ఇతర కారణాలు కూడా ఉంటాయన్నారు. తీసుకునే ఆహారం, గోళ్ల లోపాలు ఉన్నవారిలో గోళ్ల పెరుగుదల నెమ్మదిగా ఉండటం వంటివి ఉంటాయి. వేలి గోళ్లు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కీలకమైన సంకేతంగా కూడా ఉండవచ్చన్నారు. వృద్ధులలో గోళ్లపై గట్లు ఏర్పడటం సర్వసాధారణం, ఎందుకంటే అవి వృద్ధాప్యానికి సాధారణ సంకేతం, కొత్త కణాల ఉత్పత్తి మందగించడం వల్ల ఇవి సంభవిస్తాయి. అయితే యువతలో అవి అనేక ఆరోగ్య సమస్యలకు సంకేతంగా కూడా ఉండవచ్చు. గవదబిళ్ళలు, మధుమేహం, హైపర్‌పారాథైరాయిడిజం వంటి ఆరోగ్య సమస్యలకు ఇది సంకేతం అవొచ్చని నిపుణులు కూడా చెబుతున్నారు.

## ఇడ్లీ,దోశ, పూరీ వద్దు..ఓ కప్పు పొద్దున్నే ఇది తింటే ఏ రోగాలు రావు,ఎలా చేయాలంటే

ఈ రోజుల్లో ఏది ఉన్నా లేకున్నా ఆరోగ్యం ఉంటే చాలు రా బాబు అనుకుంటున్నారు అంతా. అందుకే చాలామంది ఏది పడితే అది తినకుండా ఆరోగ్యకరమైన ఫుడ్ నే తింటున్నారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఆరోగ్యంగా ఉండటానికి అవి తినండి, ఇవి తినండి అని ప్రజలకు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఫుడ్ అంటే అందరికీ గుర్తుకొచ్చేది మిల్లెట్స్. ఎండాకాలం ఆల్రెడీ స్టార్ట్ అయ్యింది. వేసవిలో చలువచేసి నీరసం రాకుండా రోజంతా యాక్టివ్ గా ఆరోగ్యంగాఉండడానికి ఉదయాన్నే ఒకకప్పు రాగులతో చేసిన రైస్ తినాల్సిందే. అయితే దీనిని ఇంట్లో తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

రాగులతో బ్రేక్ ఫాస్ట్ చేయడానికి కావాల్సిన పదార్థాలు రాగులు పెసరపప్పు నీళ్లు ఉప్పు పచ్చిమిర్చి జీలకర్ర ఇంగువ జీడిపప్పు మిరియాలు జీడిపప్పు

తయారీ విధానం -ముందుగా 1 టీగ్లాసు రాగులను శుభ్రంగా కడిగా రాత్రంతా నానబెట్టుకోవాలి. -తర్వాత 1 కప్పు పెసరప్పుని కలుపుతూ ఆయిల్ లేకుండా మంచి వాసన వచ్చేదాకా వేయించి పక్కనపెట్టాలి. చల్లారిన తర్వాత వీటిని నీళ్లు పోసి 1 గంటపాటు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద గిన్నె పెట్టి 8 గ్లాసుల నీళ్లు పోసి నీళ్లు కొంచెం వేడయ్యాక అందులో నానబెట్టిన రాగులను వేయాలి. -రాగులు సగం ఉడికిన తర్వాత అందులో వేయించి నానబెట్టిన పెసరపప్పు వేసి కలిపి నెమ్మదిగా ఉడకనివ్వాలి. -ఉడికి దగ్గరపడిన తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి. -రాగులు,



పెసరపప్పు ఉడికిన తర్వాత స్టవ్ మీద నుంచి దించి పక్కపెట్టుకోండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 1 స్పూన్ నెయ్యి వేడి చేసి అందులో గుప్పెడు జీడిపప్పు, పావు టీస్పూన్ జీలకర్ర, 1 స్పూన్ కచ్చాపచ్చాగా దంచిన మిరియాలు, రెండు పచ్చిమిర్చి చీలికలు, సన్నగా కట్ చేసిన 1 స్పూన్ అల్లం ముక్కలు,పావు స్పూన్ ఇంగువ, కరివేపాకు వేసి వేయించుకోవాలి. -తర్వాత ఈ తిరగమాతను రాగులు, పెసరపప్పుతో చేసిన మిశ్రమంలో వేసి కలిపితే తినడానికి రెడీ.

తెలుగు వంటలు

## చిలకలూరిపేట స్పెషల్ స్వీట్ రెసిపి.. వేళ్లు కూడా జుర్రుకొని తింటారు,ఎలా చేయాలంటే



పాలతాళికలు ఎప్పుడైనా తిన్నారా? తెలుగు రాష్ట్రాలలోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా పండుగల సమయంలో వీటిని ఎక్కువగా ఇళ్లల్లో చేస్తుంటారు. వినాయకచవితి సందర్భంగా ప్రత్యేకంగా దీనిని ఇంట్లో చేస్తారు. చిలకలూరిపేట, కోనసీయ ఏరియాల్లో అయితే దాదాపు ప్రతి ఇంట్లో దీనిని చేస్తుంటారు. వీటి టేస్ట్ ఒక్కసారి తింటే జన్మలో మర్చిపోరు. దీనిని తయారుచేయడం కూడా చాలా ఈజీ. చాలా రుచికరంగా ఉండే పాలతాళికలను ఇంట్లోనే ఈజీగా తయారుచేయడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పాలతాళికలు తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యంపిండి యాలకలు పాలు బెల్లం సగ్గుబియ్యం నీళ్లు.

పాతతాళికలు తయారీ విధానం -పావు గ్లాస్ సగ్గు బియ్యం 1 గంటపాటు నానబెట్టుకోవాలి.

-తర్వాత ఓ బౌల్ లో రెండు గ్లాసుల బెల్లం వేసి అందులో 1 గ్లాసు నీళ్లు, నాలుగు యాలకలు వేసి కలుపి ఈ బౌల్ ని స్టవ్ మీద పెట్టి బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసేయాలి. ఈ పాకం పూర్తిగా చల్లారనివ్వాలి. -తర్వాత స్టవ్ మీద ఓ పాన్ పెట్టి అందులో ఒకటిన్నర గ్లాసు నీళ్లు పోసి అందులో రెండు స్పూన్ల బెల్లం, 1 స్పూన్ నెయ్యి వేసి నీళ్లు బాగా మరిగిన తర్వాత మంట తగ్గించి ఇందులో 1 గ్లాసు బియ్యం పిండి వేసి ఉండలు లేకుండా దగ్గరపడేవరకు కలిపి స్టవ్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. -చల్లారిన తర్వాత దానిని చపాతి పిండి కలిపినట్లు కలుపుకోవాలి. -తర్వాత చేతికి ఆయిల్ తీసుకొని కొంచెం కొంచెంగా పిండి తీసుకొని తాళికలుగా(పొడవుగా తీగలా) చేసుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో మూడు గ్లాసుల పాలు పోసి బాగా కాగిన తర్వాత అందులో నానబెట్టిన సగ్గుబియ్యం వేసి ఉడికించుకోవాలి. సగ్గుబియ్యం పైకి తేలితే ఉడికినట్లే. -తర్వాత అందులో తాళికలు వేసేయాలి. అసలు కలపకూడదని గుర్తుంచుకోండి. మంటలను సిమ్ లో పెట్టి 7-8 నిమిషాలు ఉడికించుకోవాలి. -ఈలోగా ఓ బౌల్ లో 1 స్పూన్ల బియ్యం పిండి, కొంచెం పాలు పోసి ఉండలు లేకుండా కలిపి ఈ మెత్తాన్ని స్టవ్ మీద ఉన్న తాళికలలో కొంచెం కొంచెంగా వేసుకోండి. 2 నిమిషాలు ఉడికించి తర్వాత స్టవ్ ఆఫ్ చేయండి. -2 నిమిషాల తర్వాత అందులో ముందుగా రెడీ చేసిన బెల్లం పాకం వేసి కలపండి. తర్వాత ఇందులో వేయించిన జీడిపప్పు, కిస్మిస్ వేసి కలపండి. అంతే పాలతాళికలు రెడీ.



## శివుడికి అత్యంత ఇష్టమైన రెసిపి

శివుడు ఆగ్న లేనిదే చీమ కూడ కదలదు అంటారు. సకల చరాచర జగత్తుకు లయకారకుడు ఆ పరమేశ్వరుడు లింగోద్భవం చెందిన పవిత్ర దినమే మహాశివరాత్రి. యావత్ సృష్టిని నడిపించే ఆ శంభుడే మాఘ మాసం బహుళ చతుర్ధశి రోజు అనంత భక్త కోటి కోసం శివలింగంగా ఆవిర్భవించిన దినం కావడంతో మహాశివరాత్రిగా పరిగణిస్తారు. ఈ ఏడాది మహాశివరాత్రిని ఫిబ్రవరి 26న జరుపుకుంటారు. మహాశివరాత్రి సందర్భంగా శివుడికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ రోజు శివుడు, పార్వతిదేవికి దేవాలయాలు,ఇళ్లలో నైవేద్యాలు సమర్పిస్తారు, దీనిలో తాండైని ప్రత్యేక ప్రసాదంగా సమర్పిస్తారు. మీరు కూడా ఈ మహాశివరాత్రికి మీ ఇంట్లో శివుడికి అత్యంత ఇష్టమైన తండైని తయారు చేయాలనుకుంటే ఎలా చేయాలో ఇక్కడ చూడండి.

తాండై తయారీకి కావాల్సిన పదార్థాలు -అరకప్పు బాదంపప్పు -2 టేబుల్ స్పూన్లు గసగసాలు -2 టేబుల్ స్పూన్లు పుచ్చకాయ గింజలు -2 టేబుల్ స్పూన్లు సోంపు గింజలు -8-10 నల్ల మిరియాలు -6-8 ఏలకులు -10-12 కుంకుమపువ్వు రేకులు -2 టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్ లేదా ఎండిన గులాబీ రేకులు -అర కప్పు చక్కెర -1 లీటరు పాలు -అరకప్పు కప్పు చల్లటి నీరు -8-10 జీడిపప్పు,పిస్తాపప్పులు తాండై

తయారీవిధానం -ముందుగా బాదం, గసగసాలు, బాదం, సోంపు, నల్ల మిరియాలు, ఏలకులను నీటిలో 4-5 గంటలు నానబెట్టండి. -తర్వాత వీటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేయాలి. -ఈ పేస్ట్‌ను ఒక పెద్ద పాత్రలో పోసి ఇందులో చల్లటి నీరు పోసి బాగా ఫిల్టర్ చేయండి. -ఇప్పుడు అందులో పాలు, చక్కెర, రోజ్ వాటర్ కలపండి. పైన కుంకుమపువ్వు వేసి తాండై 1-2 గంటలు ఫ్రిజ్‌లో చల్లబరచండి. -గ్లాసులో తాండై పోసి..తరిగిన జీడిపప్పు, పిస్తాపప్పులతో అలంకరించి సర్వ్ చేయాలి. -ఈ మహాశివరాత్రిక మహాదేవునికి ఇష్టమైన ప్రసాదం తాండైని తయారు చేసి దానిని ఈశ్వరుడికి సమర్పించి,తర్వాత ప్రసాదంగా మీరు స్వీకరించండి.

# సినిమా న్యూస్



## నటి కాకపోయి ఉంటే డిజైనర్ అయ్యేదానిని: కీర్తి సురేష్



నటి మేనక కుమార్తె కీర్తి సురేష్. సహజంగానే ఫిల్మీ ఫ్యామిలీ నుంచి వచ్చిన కీర్తి నటిగా ఈజీగా ప్రజలకు కనెక్టయిపోయింది. తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో పెద్ద స్టార్ అయింది. కెరీర్ ఆరంభమే మహానటి లాంటి బయోపిక్ చిత్రంలో లెజెండరీ సావిత్రి పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించిన కీర్తి సురేష్ కి జాతీయ ఉత్తమ నటి అవార్డు దక్కింది. ఆ తర్వాత టాలీవుడ్ లో యువహీరోల సరసన నటిస్తూనే, అగ్ర హీరోల సినిమాల్లోను అవకాశం అందుకుంది. చూస్తుండగానే దశాబ్దం కెరీర్ రన్ పూర్తి చేసింది. పన్నెండేళ్లుగా ఈ బ్యూటీ సినీరంగంలో కథానాయికగా రాణించడం అంటే అంత సులువు కాదు. కథానాయికలకు మైలేజ్ తక్కువ. కానీ కీర్తి ఉత్తమ పెర్ఫామర్ గా నిరూపించుకుంటూ కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది. తాజాగా ఎల్లే డిజిటల్ కవర్ పేజీపై ముఖచిత్రంగా కనిపించింది ఈ బ్యూటీ. %-%ఎల్లే డిజిటల్%-% ఇంటర్వ్యూలో కీర్తి పలు ఆసక్తికర విషయాలను రివీల్ చేసింది. ఒకవేళ తను నటి అవ్వకపోతే కనీసం స్టైలిష్ట్ లేదా మోడల్ గా కొనసాగేది. ప్రారంభం నటి అవ్వాలని ఇక్కడికి రాలేదు. మోడల్ లేదా స్టైలిష్టుగా రాణించాలని అనుకుంది. కానీ అనూహ్యంగా తన తల్లి మేనక బాటలోనే కీర్తి నటి అయింది. పెద్ద స్థాయికి ఎదిగింది. కీర్తి ప్రయోగాత్మకతను ఎల్లే మ్యాగజైన్ కీర్తించింది. తన తల్లిదండ్రుల నుంచి కళ అబ్బిందని కూడా తన కథనంలో పేర్కొంది. సినీరంగంలో అడుగుపెట్టే ముందు స్టడీస్ పూర్తి చేయాలని తల్లిదండ్రులు పట్టుబట్టారు. దానికి కీర్తి సురేష్ అంగీకరించారు. నటనలో ప్రయత్నించే ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేయాలని నాన్నగారు అడిగినా నాకు ప్లాన్ బి ఉందని కీర్తి చెప్పింది. నేను స్టైలిస్ట్ లేదా మోడల్‌గా పనిచేయడానికి సిద్ధమయ్యాను... చివరికి నటనారంగంలోకి ప్రవేశించేందుకు ఫ్యాషన్ డిజైనింగ్ చదివాను! అని గుర్తుచేసుకుంది.

## ట్రోలింగ్, కామెంట్స్ స్వీకరించే దమ్ముండాలి!



సోషల్ మీడియా యుంగంలో ట్రోలింగ్, నెగిటివ్ కామెంట్లు సహజం. ఒక పోస్ట్ పై రకరకాల కామెంట్లు పడుతుంటాయి. అందులో నెగిటివ్ ఉంటుంది. పాజిటివ్ ఉంటుంది. కొన్నిసార్లు పాజిటివ్ కంటే నెగిటివిటీ ఎక్కువగా హైలైట్ అవుతుంది. కింద కామెంట్ బాక్సులో దారుణమైన కామెంట్లు కనిపిస్తుంటాయి. అవి నెట్టింట వైరల్ గానూ మారుతుంటాయి. అయితే వీటిని స్వీకరించే విధానం అన్నది ముఖ్యం. సాధారణంగా పాజిటివ్ కామెంట్లు వస్తే హ్యాపీగా ఫీలవుతారు. అదే చిన్న నెగివిటీ స్ప్రెడ్ అయ్యే సరికి చాలా మంది రకరకాల రియాక్షన్లను తెరపైకి తెస్తుటారు. మరికొంత మంది సున్నిత మనస్కులు మరోలా భావిస్తుంటారు. నెగిటివ్ ఎటాకింగ్ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. పాజిటివ్-నెగిటివిటీని బ్యాలెన్స్ చేయలేకపోవడం వల్ల వచ్చే సమస్యలే ఇవన్నీ. అయితే స్టార్ హీరోయిన్ సమంత మాత్రం నెగిటివ్ కామెంట్లు వైరల్ అవ్వడం విషయంలోనూ తానెంతో స్ట్రాంగ్ అంటోంది. పాజిటివిటీనే కాదు ట్రోలింగ్, నెగిటివ్ కామెంట్లను కూడా స్వీకరించినప్పుడే మనలో దమ్మెంతో తెలుస్తుందని అభిప్రాయపడింది. సోషల్ మీడియాలో నెగివిటీ అనేది కామన్ గా భావించి వదిలేయడం కంటే కొన్ని ముఖ్యమైన విషయాలను తీసుకోవడంలో తప్పులేదంది. మరికొంత మంది సున్నిత మనస్కులు మరోలా భావిస్తుంటారు. నెగిటివ్ ఎటాకింగ్ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. పాజిటివ్-నెగిటివిటీని బ్యాలెన్స్ చేయలేకపోవడం వల్ల వచ్చే సమస్యలే ఇవన్నీ. అయితే స్టార్ హీరోయిన్ సమంత మాత్రం నెగిటివ్ కామెంట్లు వైరల్ అవ్వడం విషయంలోనూ తానెంతో స్ట్రాంగ్ అంటోంది. పాజిటివిటీనే కాదు ట్రోలింగ్, నెగిటివ్ కామెంట్లను కూడా స్వీకరించినప్పుడే మనలో దమ్మెంతో తెలుస్తుందని అభిప్రాయపడింది. సోషల్ మీడియాలో నెగివిటీ అనేది కామన్ గా భావించి వదిలేయడం కంటే కొన్ని ముఖ్యమైన విషయాలను తీసుకోవడంలో తప్పులేదంది. వాటి ద్వారా తాము చేసిన తప్పిదాలు బయట పడతాయంది. అన్ని చెత్తా కామెంట్లను పట్టించుకోవాల్సిన పని లేకపోయినా? అర్దవంతంగా ఉన్న కామెంట్లను పిక్ చేసుకుని దొర్లిన తప్పులను సరిదిద్దుకోవడంలో ఎంత మాత్రం తప్పులేదంది. అలా కరెక్ట్ చేసుకోగల్గితే గనుక మరింత స్ట్రాంగ్ అవ్వడానికి అవకాశం ఉంటుందంది. సైకాలజిస్ట్ ల దగ్గరకు వెళ్లినప్పుడు ఇలాంటి విషయాలపై మంచి అవగాహన ఇస్తారని అభిప్రాయపడింది. సోషల్ మీడయాలోకి వచ్చిన కొత్తలో తనకీ నెగిటివ్ కామెంట్ల విషయంలో ఆందోళన కలిగిందని..కానీ కాలక్రమంలో వాటిని అలవాటుగా మార్చుకుని పాజిటివ్ గా ఉండటం అలవాటు చేసుకున్నట్లు చెప్పుకొచ్చింది. జీవితంలో ఎదురైన కొన్ని సంఘటనలు తనని మరింత రాటు దేలేలా చేసాయన్నారు. నాగ చైతన్యతో విడాకులు అయిన సమయంలో సమంత సోషల్ మీడియాలో టార్గెట్ అయిన సంగతి లిసిందే. తప్పంతా సమంతదే అన్నట్లు నెట్టింట కామెంట్లు పడ్డాయి. వాటి విషయంలో సమంత ఎంతో బ్యాలెన్స్ గా వ్యవహరించింది.

## జాన్వీ రేంజ్ అదుర్స్.. రిసార్ట్ ను తలపిస్తున్న పూల్!



అతిలోక సుందరి కూతురిగా జాన్వీ కపూర్ కి సినిమాల్లోకి రాకముందే పాపులారిటీ ఉంది. అలాంటి జాన్వీ కపూర్ తల్లి బాటలోనే సినిమాల్లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి సినిమాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ఎప్పుడు ఏదో ఒక విషయంతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా నిలిచే జాన్వీ కపూర్ తాజాగా తన పర్సనల్ స్విమ్మింగ్ పూల్ ప్రత్యేకతలతో మరోసారి వార్తల్లో నిలిచింది. అయితే చాలామంది సినీ సెలెబ్రిటీలు సినిమాలో నటించగా వచ్చిన డబ్బులతో లగ్జరీ లైఫ్ ని ఎంజాయ్ చేయాలి అనుకుంటారు. అలా తమకంటూ లగ్జరీ ఇళ్లతో పాటు లగ్జరీ కార్లు ఇలా ప్రతి ఒక్కటి ఉంటాయి. వీటన్నింటిలో ముఖ్యంగా చెప్పుకోవాలంటే విలాసవంతమైన బంగ్లాలు.. చాలామంది సెలబ్రిటీలకు విలాసవంతమైన బంగ్లాలు,విల్లాలు ఉంటాయి. అంతేకాదు వారి ఇల్లు రాజభవనం లాగా ఉంటాయి. వారి ఇళ్ళలో ఉండే గదులు ఒక్కొక్కటి ఎంత విశాలంగా ఉంటాయి అంటే మిడిల్ క్లాస్ ఫ్యామిలీలు ఆ ఒక్క గది ఉన్న స్థలంలోనే పూర్తి ఇల్లుని నిర్మించుకుంటారు. ఆ రేంజ్ లో ఉంటాయి. అయితే తాజాగా జాన్వీ కపూర్ కి ఉన్న విలాసవంతమైన ఇల్లు, ఆమె స్పెషల్ స్విమ్మింగ్ పూల్ గురించి సోషల్ మీడియాలో ఒక వార్త వైరల్ అవుతోంది. అదేంటంటే.. జాన్వీకపూర్ కి ముంబైలోని రిచ్ ఏరియా అయినటువంటి బాంద్రాలో 8,669 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.65 కోట్ల విలువ చేసే ఓ లగ్జరీ ఇల్లు ఉంది. ఈ లగ్జరీ ఇంట్లో ఉండే ప్రతి ఒక్క గది చాలా ప్రత్యేకంగా ఉంటుందట.

## మిరాయ్.. యూఎస్ బాక్సాఫీస్ మైండ్ బ్లాక్ లెక్కలు..!



ఓవర్సీస్ లో మన సినిమాలకు మంచి డిమాండ్ ఉంటుంది. అంచనాలకు తగిన సినిమాను అందిస్తే మాత్రం యూఎస్ లో ఉన్న తెలుగు ఆడియన్స్ బాగా రిసీవ్ చేసుకుంటారు. ఈ క్రమంలో లేటెస్ట్ గా శుక్రవారం రిలీజైన మిరాయ్ సినిమాకు యూఎస్ బాక్సాఫీస్ క్రేజీగా మారింది. ఆల్రెడీ ప్రీమియర్స్ తోనే సినిమాకు 394000 డాలర్స్ రాబట్టిన మిరాయ్ సినిమా ఫస్ట్ డే మరో 400000 డాలర్స్ కలెక్ట్ చేసింది. ప్రీమియర్స్ తో కలిపి యూఎస్ లో మిరయ్ డే 1 8 లక్షల డాలర్స్ ని వసూలు చేసింది. సినిమాకు మంచి టాక్ ఉంది కాబట్టి బుకింగ్స్ బాగున్నాయి. సాటర్డే, సండే రెండు రోజుల్లో మంచి బుకింగ్స్ జరిగేలా ఉంది. అలా చూస్తే వీకెండ్ లోగా తేజ సజ్జ మిరాయ్ సినిమా 1 మిలియన్ దాటేసేలా ఉంది. స్టార్ సినిమాలకు మాత్రమే యూఎస్ మార్కెట్ లో మిలియన్స్ కలెక్షన్స్ వస్తుంటాయి. హనుమాన్ సినిమా కూడా యూఎస్ బాక్సాఫీస్ దగ్గర మంచి పర్ఫార్మెన్స్ చూపించింది. మిరాయ్ కూడా అక్కడ కలెక్షన్స్ అదరగొట్టేస్తుంది. కార్తీక్ ఘట్టమనేని డైరెక్షన్ లో తెరకెక్కిన మిరాయ్ సినిమా లో తేజ సజ్జ, మంచి మనోజ్, శ్రీయ ప్రధాన పాత్రలుగా చేశారు. ఈ సినిమాకు ప్రభాస్ ఇచ్చిన వాయిస్ ఓవర్ సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లింది. మిరాయ్ సినిమా విజువల్స్ తెలుగు సినిమా స్టాండర్డ్స్ మరోసారి హాలీవుడ్ కి ఏమాత్రం తక్కువ కాదనేలా ప్రూవ్ చేసింది. మిరాయ్ సినిమాకు యునానిమస్ పాజిటివ్ టాక్ వచ్చింది. కంటెంట్ ఉన్న సినిమాను ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారన్న విషయం మళ్లీ ప్రూవ్ అయ్యింది. మిరాయ్ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఐతేజ్ ఈ సినిమాకు పెట్టిన బడ్జెట్ కు బెస్ట్ క్వాలిటీ అవుట్ పుట్ ఇచ్చారు. సినిమా రిలీజ్ ముందే టేబుల్ ప్రాఫిట్ తో మూవీ వచ్చింది. మిరాయ్ సినిమా గ్రాఫిక్స్ కూడా ఇంప్రెస్ చేశాయి. తెలుగు సినిమాను మరోసారి టాప్ లెవెల్ లో నిలబెట్టే మూవీగా మిరాయ్ సపోర్ట్ చేస్తుంది. యూఎస్ లోనే కాదు తెలుగు రెండు రాష్ట్రాల్లో మిరాయ్ కలెక్షన్స్ అదిరిపోతున్నాయి. అఫీషియల్ గా మేకర్స్ ఇంకా అనౌన్స్ చేయలేదు కానీ తేజ సజ్జ మిరాయ్ తో మరోసారి తన స్టామినా ప్రూవ్ చేశాడని చెప్పొచ్చు. మిరాయ్ ఫస్ట్ డే ఇండియా కలెక్షన్స్ 12 కోట్ల దాకా రాబట్టిందని తెలుస్తుంది.






# దేశానికి మణిహారం మణిపూర్... మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్‌లో రైల్ కనెక్టివిటీ భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావిత రాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరిం చేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటుందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీలకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.



## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

మొదటిపేజీ తరువాయి

మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంత మైన దేశాభి వృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారం భోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరిం చారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

## కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

మొదటిపేజీ తరువాయి

ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీ-ఎంసీల నీటిని అందుబాటులో ఉంచడంతో పాటు ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీ-ఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

## గ్రూప్-1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

మొదటిపేజీ తరువాయి

నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్‌నగర్‌లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

## మణిపూర్‌లో ఇప్పడా పర్యటించేది

మొదటిపేజీ తరువాయి

కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగిన ప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు.

## ఎక్సైజ్ సిబ్బంది సమర్ధంగా విధులు నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీమ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్లబెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎక్సైజ్‌శాఖ పట్టుకున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను పట్టుకున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించు కోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు-చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టు-బడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు- అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టుకున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## గూప్-1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్ధమవుతుంది. పోటీ ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్.. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది. మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాము. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హరీశ్ అన్నారు. వెటర్నరీ కాలేజ్ ని సిద్దిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్‌కి తరలించారు. సిద్దిపేటకు అన్యాయం చేశారు. వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాము. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుందని హరీశ్ పేర్కొన్నారు.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.



## కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే...

మొదటిపేజీ తరువాయి

ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకీ 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకు పోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారు లను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించు కోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశర చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

## మావోయిస్టు సుజాతక్క సరెండర్

మొదటిపేజీ తరువాయి

ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాం డర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వా నిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

# బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని బిఎంఎస్ ఎప్పటినుండో చెబుతోంది

**- రాజకీయ కారణాలతోనే సింగరేణి కార్మికులకు తీవ్ర నష్టం కలిగించిన కార్మిక సంఘాలు**

**- వేలం పాటను అడ్డుకున్న అన్ని కార్మిక సంఘాలు క్షమాపణ చెప్పాలి**

**- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి పి.మాధవ నాయక్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



భద్రాద్రి–కొత్తగూడెం, సెప్టెంబర్ 13 : బొగ్గు గనుల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనాలని బిఎంఎస్ ఎప్పటినుండో చెబుతోందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి పి.మాధవ నాయక్ అన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ భవన్ లో శనివారం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి పి.మాధవ నాయక్ మాట్లాడుతూ బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో సింగరేణి యాజమాన్యం వేలంపాటలో పాల్గొని గనులను సింగరేణి దక్కించుకోవాలని గతంలోనే సూచించారన్నారు. దీనివల్ల సింగరేణి సంస్థతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆర్థికంగా బలపడుతుందని, కార్మికుల శ్రేయస్సు, కంపెనీ మనుగడ కొనసాగుతుందని అయన అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో, బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో ప్రతినిధి బృందం 2021లో ఆనాటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి మెమొరాండం సమర్పించిందని అయన గుర్తు చేశారు. ప్రహ్లాద్ జోషి కూడా సింగరేణి యాజమాన్యం వేలంపాటలో పాల్గొంటే, గనులు తప్పకుండా సింగరేణికే ఇస్తామ ని హామీ ఇచ్చారని అయన చెప్పారు. అయినప్పటికీ, రాజకీయ కారణాలతో కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక ధోరణి ప్రదర్శించి, సింగరేణికి తీవ్ర నష్టాన్ని కలిగించాయని అయన విమర్శించారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఈ అంశంపై యాజమాన్యాన్ని అనేక సార్లు ఒత్తిడి చేసి, వేలంపాటలో పాల్గొనాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీల పావులుగా మారిన టీబీజీకేఎస్, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ వంటి కార్మిక సంఘాలు తమ రాజకీయ పార్టీల కబంధహస్తాలలో చిక్కుకొని, తమ సొంత ప్రయోజనాల కోసం కార్మికులను తప్పుదారి పట్టించి ఆందోళనలు నిర్వహించాయని అయన ఆరోపించారు. దీని ఫలితంగా సింగరేణి సంస్థకు సుమారు 60 వేల కోట్ల రూపాయల నష్టం కలిగిందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గాఢ నిద్ర నుండి మేలుకొని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ముఖ్యంగా గనుల వేలంలో పాల్గొనకపోతే సింగరేణికి కలిగే నష్టాన్ని గమనించి ముందడుగు వేసిన యాజమాన్యానికి అయన అభినందనలు తెలిపారు. సింగరేణి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వేలంపాటలో పాల్గొనే నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమ న్నారు. ఇంతకాలం రాజకీయ పార్టీల ప్రేరణతో కార్మికుల ప్రయోజనాలను పక్కన పెట్టిన టీబీజీకేఎస్, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ సంఘాలు ఇప్పుడు అయినా కార్మికులకు క్షమాపణ చెప్పాలని అయన డిమాండ్ చేశారు. వేలంపాట వల్ల కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి లాభం ఉండదని పలు సార్లు వివరణ ఇచ్చినా, గతంలో టీఆర్ఎస్–బీఆర్ఎస్ ప్రభుత్వానికి దగ్గరగా ఉన్న పెట్టుబడిదారుల కోసం ప్రైవేటీకరణ పేరుతో కుట్రలు పన్ని, సింగరేణిని నిర్వీర్యం చేయాలనే యత్నాలకు ఈ సంఘాలు మద్దతు పలకడం దురదృష్టకరమన్నారు. అందువల్ల, ఇప్పటికైనా కార్మిక సంఘాలు రాజకీయ పార్టీల కోసం కాకుండా, కార్మికుల శ్రేయస్సు కోసం, సింగరేణి అభివృద్ధి కోసం కృషి చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం గట్టిగా డిమాండ్ చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నేతలు టీఎస్ పవన్ కుమార్, లట్టి జగన్మోహన్, జీ. వెంకట్ రెడ్డి, ఎం.శ్రీనివాస్, మొగిలిపాక రవి, నాగప్రసాద్, ఉట్ల గణేష్, శ్రవణ్ కుమార్, శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కమిషనర్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జితేష్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13 : స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పరిశీలన కోసం శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఐఏఎస్, రిటైర్డ్ ఐ.రాణి కుముదినికి కొత్తగూడెంలోని ఇల్లందు సింగరేణి గెస్ట్ హౌస్ లో పూల మొక్క ఇచ్చి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వాగతం పలికారు.


# సొంతింటి పథకానికే సింగరేణి కార్మికుల మొగ్గు

**- రహస్య బ్యాలెట్‌లో సుస్పష్టం.**

**- సిఐటియు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కొత్తగూడెం, సెప్టెంబర్ 13:సిఐటీయు ఆధ్వర్యంలో ఈనెల 11,12 తేదీలలో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్‌లో సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ కార్మికులు సొంతింటి పథకం అమలు చేయాలని కోరుకుంటున్నారని, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియూ) కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. కొన్ని కార్మిక సంఘాలు యాజమాన్యం పైన ఒత్తిడి తీసుకొచ్చి సిఐటియు బ్యాలెట్ ఓటింగ్ కు ఆటంకాలు కల్పించటానికి అనేక కుట్రలు కుతంత్రాలు చేసి, సిఐటియు నాయకుల పైన ఒత్తిడి తీసుకొచ్చి యాజమాన్యంతో ఆంక్షలు విధింప చేశారని శనివారం జరిగిన కౌంటింగ్ సందర్భంగా అయన తెలిపారు. సిఐటియు కార్మికుల పక్షాన సొంతింటి పథకం అమలు చేయటకు కార్మికుల అభిప్రాయ సేకరణను బ్యాలెట్ ద్వారా తెలుసుకోవాలని ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్లలో ఓటింగ్ నిర్వహించిందన్నారు. ఓటింగులో పాల్గొన్న మొత్తం కార్మికులు సొంతింటి పథకమే అమలు చేయాలని కోరుకుంటూ తమ ఓట్ల ద్వారా తెలిపారని అయన వెల్లడించారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ప్రాంగణంలో బ్యాలెట్ బాక్స్ లో ఉన్న ఓట్లు లెక్కించి చూడగా కొత్తగూడెంలో ఏరియా/కార్పొరేట్ కు సంబంధించి 2575 ఓట్లు పోల్ కాగా దానిలో 2561 సొంతిల్లు కావాలని కోరుకున్నారని, 11 ఓట్లు క్వార్టర్ కావాలని, 3 ఓట్లు చెల్లనివిగా ఉన్నాయని అయన ప్రకటించారు. ఓటింగ్ లో వాతావరణ ప్రభావం వర్షాన్ని లెక్కచేయకుండా, యజమాన్యం నిర్బంధాలను, ఇతర కార్మిక సంఘాల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టి సిఐటియు నిర్వహించిన ఓటింగ్ లో మెజార్టీ కార్మికులు సొంతిల్లు పైన ఓటు వేశారని ఆయన తెలిపారు. ఈ దిశగా యాజమాన్యం మరొకసారి ఆలోచించి ప్రణాళిక తయారు చేయాలని అయన డిమాండ్ చేశారు. కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించి మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా అయన తెలియజేశారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలు తప్పుడు ప్రచారాలు మాని కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించి సొంతిల్లు అమలు పోరాటంలో



కలిసి రావాలని అయన కోరారు. కార్మికుల అభిప్రాయం మేరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు సొంతిల్లు అమలు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేసేందుకైనా సిద్ధమని అయన అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించాలని, రూ. 400 కోట్లతో నిర్మించే క్వార్టర్ల నిర్మాణంలో, ఒక క్వార్టర్ నిర్మాణానికి 44 లక్షల రూపాయలు అవుతుందని, ఇందులో మాల్ ప్రాక్టీస్ కు అవకాశం ఉందని అయన అన్నారు. తమ యూనియన్ లెక్కల ప్రకారం ఒక క్వార్టర్ కు 22 లక్షల కంటే ఎక్కువ కాదని, అందువల్ల తక్షణమే సింగరేణి యాజమాన్యం విజిలెన్స్ విచారణ చేపట్టాలని అయన కోరారు. కార్మికుల అభిప్రాయం మేరకు సొంతిల్లు అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఓటింగ్ పాల్గొన్న కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షులు జి.రాజారావు, వై.వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, గడల నరసింహారావు, నిమ్మగడ్డ లక్ష్మణ రావు, వికే ఓసి పిట్ కార్యదర్శి ఎలగొండ శ్రీరామమూర్తి, జేవిఆర్ ఓసి పిట్ కార్యదర్శి, కార్తిక్, అసిస్టెంట్ కార్యదర్శి సంపత్, స్ఫూర్తి, సత్తీష్, మహ్మద్ అలీ, వై.ఆనంద్, సామర్ల నర్సయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా బాధలు పట్టించుకోని రేవంత్ సర్కార్

**మండిపడ్డ మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిజామాబాద్, సెప్టెంబరు 13 : రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. వరి పొట్ట దశలోఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపో తుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి మాటలు బుడ్డ ర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా? అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు– మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 'కబర్దార్... ఇక మౌనంగా ఉండం' అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## షీ టీం అదుపులో పోకిరీలు

**జిల్లా షీటీం ఇన్చార్జి ఎస్సై ఉషారాణి**

(ప్రజాలక్ష్యం బ్యూరో)



మంచిర్యాల, సెప్టెంబర్ 13 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు ఉద్యా నవనం వద్ద అల్లరిచేస్తూ, ఈవ్ టీజింగ్‌కి పాల్పడుతున్న పోకిరీలను అదుపులోకి తీసుకున్నట్లు మంచిర్యాల జిల్లా షీటీం ఇన్చార్జి ఎస్సై ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. కొంతకాలంగా పలువురు బాలురు ఉద్యానవనం వద్ద విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం అందడంతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శనివారం బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని షి టీమ్ ఆఫీసుకి తరలించారు. తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ల్యాండ్ సెటిల్‌మెంట్‌లో తేడాలు

**- రియల్టర్ శ్రీకాంత్ రెడ్డి హత్యపై పోలీసులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13 : కుషాయిగూడ రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన విషయాలను కుషాయిగూడ పోలీసులు శనివారం మీడియాకు వెల్లడించారు. వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. శాంతినగర్, లాలాపేట్ ప్రాంతాల్లో ఆయన వ్యాపారం చేస్తున్నాడు. అయితే, లాలాపేట్‌కు చెందిన డానియల్, ధన్‌రాజ్‌లను బౌన్సర్లుగా పెట్టుకున్నాడు. వీరిద్దరిపైనా లాలాపేట్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్లు– ఉన్నాయి. భోగారంలో ఓ భూమి విషయంపై శ్రీకాంత్ రెడ్డి డీల్ చేస్తున్నాడు. అందులో సహాయం చేసినందుకు డానియల్, ధన్‌రాజ్‌కు ఒక్కొక్కరికి రూ.కోటి ఇస్తానని ఆయన హామీ ఇచ్చాడు. కానీ డబ్బు ఇవ్వకుండా జాప్యం చేశాడు శ్రీకాంత్ రెడ్డి. ఆయనను తొలగించి ల్యాండ్ సెటిల్‌మెంట్‌ను చేసి డబ్బులు తామే తీసుకోవాలని నిందితులు ప్లాన్ చేశారు. గతంలో ధనరాజు ప్రవర్తన నచ్చకపోవడంతో పనిలో నుంచి తీసేశాడు శ్రీకాంత్ రెడ్డి. అయితే, మళ్లీ తిరిగి కొద్దిరోజుల క్రితమే ధనరాజును పనిలో చేర్చుకున్నాడు శ్రీకాంత్ రెడ్డి. వ్యక్తిగత గొడవలు, ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయంలో కక్ష పెంచుకున్నాడు ధనరాజ్. ఈ క్రమంలోనే శ్రీకాంత్ రెడ్డిని నిందితులు హత్య చేసినట్లు కుషాయిగూడ పోలీసులు అనుమానిస్తున్నారు.

## పహల్గాం దాడిని అప్పుడే మర్చారా?

**- పాక్‌తో మ్యాచ్ ఆడడంపై బాధితుల ఆందోళన**

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 : ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని అంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. చివరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మ్యాచ్ ఆడుతామని బిసిసిఐ ప్రకటించింది. ఈ విషయాన్ని ఐసిసితో పాటు, ఎసిసి కూడా అంగీకరించాయి. అయితే పహల్గాం దాడి బాధితురాలు ఐషాన్య ద్వివేది ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు క్రికెటర్లకు ఈ మ్యాచ్ ఆడటం ఇష్టం లేదని.. కానీ బిసిసిఐ వాళ్లపై ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యనించారు. అసలు మ్యాచ్‌కి బిసిసిఐ ఒప్పుకోకుండా ఉండదాల్సిందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను బిసిసిఐ విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబసభ్యుల ఆవేదన అప్పుడే మర్చిపోయారా? అని స్పాన్సర్లు, క్రికెటర్లను ప్రశ్నించారు. ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ ఆ దేశం ఉగ్రవాదులకు పోషించడానకే ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మనపై దాడి మనమే వాళ్లను ప్రోత్సాహించినట్లు– అవుతుందని అన్నారు. దేశ ప్రజలంతా కలసి మ్యాచ్‌ను వీక్షించకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

**- కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్‌కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే..బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు. ఫార్ములా– ఈ కార్ రేసు కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నాం

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించాలి

**- వసతి గృహాలకు నూతన భవనాలను నిర్మించాలి - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 13 : యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు శిథిలావస్థకు వచ్చిన భవనాలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు నూతన భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్సి బాలుర పాఠశాల, కళాశాల వసతి గృహాలను శనివారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు అరకొర వసతులతో నడుస్తున్నాయని కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. శుక్రవారం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఇన్వార్డులో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వ పాఠశాలలకు కొత్త భవనాలు నిర్మించాలని వినతిపత్రం అందజేశామని ఆయన తెలిపారు. వెంటనే జిల్లాలో శిథిలావస్థకు చేరుకున్న సంక్షేమ వసతి గృహాలకు కొత్త భవనాలు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని



ఆయన కోరారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ అమలు అవుతుందా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ నాయకులు గణేష్ రాము తదితరులు పాల్గొన్నారు

## పాడుబడ్డ పాఠశాలలో మత్తుపదార్థాల తయారీ

**- దాడిచేసి పట్టుకున్న ఈగిల్ టీమ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ మరో భారీ మత్తు పదార్థాల రాకెట్ గుట్టును రట్టు చేసింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై దాడి చేసింది. పాత పాఠశాల భవనంలో ఆల్ఫాజోలం అనే మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్న ముఠాను ఈగల్ టీమ్ పట్టుకుంది. మత్తు మందు తరలిస్తుండగా.. నలుగురు సభ్యులతో కూడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పాఠశాల నుంచే వీరంతా దందా కొనసాగిస్తు న్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో రూ.కోటి విలువైన 7 కిలోల అల్ఫాజోలం, అల్ఫాజోలం తయారు చేసే యంత్రాలు, ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com